SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

302135

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 150

విజయవాడ, బుధవారం 1-9-1965 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు . 8 పైసలు

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత సేనల విజయ పురోగమనం

కీలకస్థానంలోని హాజ్‌పీర్ కనుమ మరికొన్ని చౌకీలు స్వాధీనం: 11 గ్రామాలకు విముక్తి

పటిష్టమైన వ్యూహంతో విజయాలను సాధించినట్లు రక్షణ మంత్రి చవాన్ ప్రకటన

విముక్తి పొందిన గ్రామాలలో కాశ్మీర్ మంత్రి పర్యటన: సహాయ కార్యక్రమాల అమలుకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఆగస్టు 31:

యూరికి దక్షిణంగా పాక్ విద్రోహులు కాశ్మీర్‌లో ప్రవేశించడానికి ప్రధాన ముఖద్వారంగా ఉపయోగపడుతున్న హజీపీర్ కనుమను మన సైన్యాలు వశపరచుకున్నాయి. ఈ దాడుల సందర్భంలో ఇంకా కొన్ని చౌకీలను స్వాధీనం చేసుకొవడంతోపాటు 18 ఏళ్లుగా పాక్ పరిపాలనలో దుర్భర దాస్యాన్ని అనుభవిస్తున్న 14 గ్రామాలకు మన సైన్యాలు విమోచన కల్పించాయి.

భారత సైనిక దళాలు హాజీపీర్ కనుమ స్వాధీనం చేసుకున్నాయని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఢిల్లీలో ప్రకటించారు.

[illegible] ప్రధానంగా పన్నే హాజీపీర్ కనుమ [illegible] దాడులతో [illegible] చౌకీలను స్వాధీనం చేసుకొన [illegible] ప్రదేశాలు పర్వతాలతో [illegible] ఉంది. [illegible] ప్రాంతాన్ని [illegible] నేందుకు, [illegible] పరపరా చేసేందుకు దాచి ఉంచిన

(మిగతా 5 వ పేజీలో)

"ఆగస్టు 26వ తేదీన [illegible] కలలు యూరి దక్షిణంగా గల [illegible] నుంచి శ్రేణి దాటాయి. పాక్ విద్రోహులు ఆ ప్రాంతంలో నెలకొల్పిన స్థావరాలను నాశనం చేసేందుకు మన సైనిక దళాలు యుద్ధ విరమణ రేఖ దాటి వెళ్లాయి.

"ఈ స్థావరాల నుంచే పాక్ దుండగులు గుల్మార్గ్, కాశ్మీర్ లోయలలో ప్రవేశించారు. ఈ స్థావరాల నుంచే వారు వస్తున్నారు. ఆ స్థావరాలను పాకిస్తాన్ దళాలు రక్షిస్తున్నాయి. ముమ్మందు ఆక్రమణగా కాశ్మీర్‌లోకి ప్రవేశించేందుకు అక్కడ భారీ ఎత్తున విద్రోహుల మూటాలు చొప్పించేసినట్లు విశ్వసనీయంగా సమాచారం అందింది.

"ఈ విద్రోహులను తుడిచి పెట్టేందుకు మన సైన్యం జరిపిన దాడులు పూర్తిగా జయప్రదమయ్యాయి. ఈ విద్రో

కాశ్మీర్ పరిస్థితి: నిక్సోతో థాంట్ చర్చ

సమితి, న్యూయార్క్, ఆగస్టు 31

కాశ్మీర్ పరిస్థితి గురించి అమెరికా రాజ్యాంగ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్ ఢాకా, పాకిస్తాన్‌లలోని సమితి పరిశీలక బృందం ప్రధానాధికారి శ్రీ రాబర్ట్ హెచ్. నిమ్మోతో చర్చలు జరిపారు.

శ్రీ నిమ్మో నిన్న గురువారం ప్రధాన కార్యాలయానికి అప్పించిన తర్వాత అయినతో ప్రధాన కార్యదర్శి సుదీర్ఘంగా చర్చలు జరపడం ఇది తొలిదనట.

నిన్నటి చర్చల అనంతరం భవిష్యత్తు కార్యక్రమం గురించి ప్రధాన కార్యదర్శి నిర్ణయం తీసుకోగలరని సమితి ప్రతినిధి [illegible] చెప్పారు.

పాకిస్తాన్ ముఖ్య ప్రతినిధి శ్రీ [illegible] అలీ కూడా నిన్న ఉథాంట్‌ను కలుసుకున్నారు.

కాశ్మీర్‌లో తాజా పరిణామాల గురించి పరిశీలకుల వద్ద నుంచి నిత్యమూ వివరాలు వస్తున్నాయని ఆ ప్రతినిధి వివరించారు.

విముక్తి పొందిన గ్రామాల దైన్యస్థితి

శ్రీనగర్, ఆగస్టు 31: యుద్ధ విరమణ రేఖవెంబటి హాజీపీర్ కనుమను భారత సైన్యం స్వాధీనం చేసుకుని యూరి రంగంలో పాకిస్తాన్ నుంచి విముక్తి కలుగ జేసిన గ్రామాలలో జమ్మూ-కాశ్మీర్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఘులాం రసూల్ కార్ విస్తృత పర్యటించారు. బరముల్లా డిప్యూటీ కమిషనర్, పోలీస్ సూపరింటెండెంట్ ఆయన వెంట వున్నారు.

12 వేల అడుగుల ఎత్తున గల హాజీపీర్ కనుమను ఆయన వెళ్లారు.

14 గ్రామాలలోని 5 వేలమంది ప్రజలు అనుభవిస్తున్న వైద్య పరిస్థితులను శ్రీ కార్ పరిశీలించారు. సుమారు 18.5 ఎత్తులోను పంచదారతాని పిలవబడుతున్నవారు తాము చూడలేదని ప్రజలు సంతోషిస్తారు. వారికి పరిమితమైన వస్త్రాలు, ఇతర జీవితావసర వస్తువులు లభ్యం కావడం లేదు.

అత్యధిక సంఖ్యాకులైన ప్రజలు దుర్భర దారిద్ర్యంలో మునిగి ఉండడం శ్రీ కార్ స్వయంగా చూచారు.

యూరికి సుమారు 10 మైళ్ళలోగల భాబాబండి గ్రామంలో శ్రీ కార్ ఒక పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రజలను

(మిగతా 5 వ పేజీలో)



నెహ్రూ విశ్వవిద్యాలయం

ఈ ఏడు రు 50 లక్షలు మంజూరు: చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 31: ఢిల్లీలో ప్రభుత్వం నెలకొల్పదలచిన నెహ్రూ విశ్వవిద్యాలయాన్ని బ్రిటన్‌లోని ససెక్స్ విశ్వవిద్యాలయ పంథాలో నిర్మాణం చేయాలని భావిస్తున్నట్లు నేను రాజ్యసభలో విద్యాశాఖామంత్రి శ్రీ చాగ్లా చెప్పగలిగాను.

జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం బిల్లును పార్లమెంటు సంయుక్త సంఘానికి నివేదించాలన్న తీర్మానాన్ని శ్రీ చాగ్లా ప్రతిపాదిస్తూ పై విధంగా చెప్పారు. ససెక్స్ విశ్వవిద్యాలయం మాదిరిగా విశ్వ విద్యాలయం పైనా, ప్రణాళికపైనా, సంపూర్ణ యువ్వెందుకు నెహ్రూ విశ్వవిద్యాలయం సంఘాలను ఏర్పాటు చేస్తుందన్నారు.

అజ్మీర్ గేటుకు దక్షిణంగా ఉన్న 17 లేదా 18 కళాశాలలు నెహ్రూ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ఉంటాయని కూడా శ్రీ చాగ్లా తెలిపారు. అజ్మీర్ గేట్‌కు ఉత్తరంగా ఉన్న అన్ని వసతిశాలలు, మౌలానా ఆజాద్ వైద్య కళాశాల ఢిల్లీ విశ్వవిద్యాలయ లదీనంలోనే ఉంటాయి. నెహ్రూ విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం ఈ ఏడాదికి రు 50 లక్షలు మంజూరు చేసింది. దీనిని ఢిల్లీకి దక్షిణంగా ఎదిదిని మైళ్ళ దూరంలో 30 ఎకరాల స్థలంలో నిర్మిస్తారు.

ప్రత్యక్ష పన్ను రేటు తగ్గించే అవకాశం

లోక్ సభలో టి. టి. కె. ప్రకటన:

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ప్రస్తుతం మన్నున్న ప్రత్యక్ష పన్నుల రేట్లు అలాగే కొనసాగుతాయని, లేక తగ్గించినా తగ్గింద వచ్చునని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో ప్రకటించారు.

ఫైనాన్స్ బిల్లుపై చర్చను శ్రీ కృష్ణమాచారి ముగిస్తూ, దీనివల్ల ప్రభుత్వం ఆదాయంపై 50 శాతం హెచ్చురేటు ప్రకారం మన అన్నివస్తువులు పొందగల దన్నారు.

ఫైనాన్స్ బిల్లు ప్రథమ పఠనాన్నిచ్చి ఆమోదించారు.

శ్రీ కృష్ణమాచారి తమ ఉపన్యాసం కొనసాగిస్తూ, భారతదేశంలో ప్రకటించాలేని ప్రస్తుత పన్నులన్నవన్నీ కూడా కొంతవరకు పీడనాలిస్తాయి నెంచడానికి, ధనవంతుల స్థాయి తగ్గించడానికి తోడ్పడగలదని అన్నారు.

మద్రాసు - తిరుపతి బస్సుల పునరుద్ధరణ

పన్నులపై ఉభయరాష్ట్రాల వివాదం అంతం

చెరి 2 వేల లారీలు నమోదుచేసుకునే ఏర్పాటు: ఒకే రాష్ట్రానికి పన్ను చెల్లించే సదుపాయం

మద్రాసు, ఆగస్టు 30:

మోటారు వాహనాలపై విధించే పన్ను విషయంలోనూ, ప్రయాణీకులపైన, సరుకులపైన పన్ను విధింపు చట్టం క్రింద విధించే పన్ను విషయంలోనూ మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రవాణా శాఖల మంత్రులు నేటి మధ్యాహ్నం ఇక్కడి కుదుర్చుకున్న ఒక ఒప్పందం పలితంగా, ఉభయ రాష్ట్రాల మధ్య బస్సులు, ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాల రాకపోకలకు సంబంధించి ఒక సంవత్సరంగా కొనసాగుతున్న వివాదం అంతమొందింది.

తాము విధించిన సర్‌చార్జి చెల్లించకపోవడం కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మద్రాసు ప్రభుత్వ రవాణా సంస్థకు పంపిన కొన్ని బస్సులు గత సంవత్సరం జూలై మాసంలో తిరుపతిలో స్వాధీనం చేసుకున్న మీదట ఈ వివాదం నెలకొంది. దీని ఫలితంగా మద్రాసు ప్రభుత్వం, మద్రాసు—తిరుపతి బస్ సర్వీస్‌ను రాత్రికిరాత్రి రద్దు చేయడం జరిగింది.

ఇప్పుడు మరుక్షణమున్న ఒప్పందం ప్రకారం, ప్రభుత్వం ప్రైవేటు వాహనాలు కూడా వర్తిస్తుంది. ఇది ఈ నెల అక్టోబరు 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది. దీనివలన సరించి ఆంధ్రప్రదేశ్‌లో నమోదు అయిన వాహనాలు ఎలాగు పన్ను చెల్లించ నవసరం లేదు. అదే విధంగా మద్రాసు రాష్ట్రంలో తిరిగేందుకు అనుమతి ఉంది. ఈ విషయంగా ఏ రాష్ట్రంలో నమోదు అయిన వాహనాలు, ఆ రాష్ట్రం విధించే పన్నులను మాత్రమే చెల్లిస్తాయి.

బస్సుల్లో ఆక్రమించిన ఉభయ రాష్ట్రాలు కొండనేమో లారీలను నమోదు చేసుకోవచ్చు

(మిగతా 5 వ పేజీలో)



తే 23-8-'65 నికాలకి సోమవారం పదయం 5 గంటలకు మాతండ్రిగారు
చెరుకూరి
వెంకటేశ్వరరావుగారు
స్వర్గస్థులయినారు.
పెద్దకార్యము
4-9-65 స్థిరవారం
రోజున చేయుటకు పెద్దలు నిర్ణయించినారు గనుక తెలియజేయడమైనది.
ఇట్లు కుమార్లు
చెరుకూరి లక్ష్మణరావు
,, రామచంద్రరావు
అల్వాపురం
25-8-65

హాజ్‌పీర్ కనుమ వద్ద భారతసేనల సుస్థిరత

పాక్ కాల్పులకు గట్టి జవాబు

యూరిరంగంలో ఒకప్రాంతంనుంచి: ఆగస్టు: 31

యూరిరంగంలో యుద్ధవిరమణరేఖ దాటి భారత సైన్యాలు 8 మైళ్లు ప్రవేశించి స్వాధీనం చేసికొన్న హాజ్‌పీర్ కనుమపై స్థావరాన్ని కట్టుదిట్టంగా కాపాడుకొంటున్నాయి; ఈ ప్రాంతంలో అద్భుతంగా సాధించిన విజయాన్ని సుస్థిరం చేసికొంటున్నాయి.

ఈ ప్రాంతంనుంచి పి. టి. ఐ. వార్తా సంస్థ ప్రతినిధి పై వార్తలు పంపారు.

భారతసైన్యం అనేక పర్వతస్థావరాలను స్వాధీనం చేసికొన్నాయి. వీటిలో జెడోరి (12,310 అడుగుల), సంక్ (9,500 అ.) తెర్—వాలిగాలి (10,300 అ.) మొదలైన స్థావరాలు ఉన్నాయి.

పీర్‌సంజార్ శ్రేణిపై భారతదళాలు మకాం చేసి, ఈ ప్రాంతంలో 81 చదరపు మైళ్ళ వైశాల్యంపై ప్రాబల్యం కలిగి వున్నాయి.

కాశ్మీర్‌లోని యూరి ప్రాంతంనుంచే విద్రోహులు అధికంగా ప్రవేశించారు. ఈ ప్రాంతంలో విద్రోహులకోసం వారు దాగి యున్న చోటనుండున్న ప్రాంతాలు భారత దళాలు గాలిస్తున్నాయి.

హాజీపీర్ కనుమపై దాడి చేసిన మంచి పాకిస్తాన్ సైనికులు చనిపోయిన కాలున్నారు. వారి భారతదళాలు వారికి గట్టిగా సమాధానం చెబుతూ, శత్రువులను తరుముతూ ఉంటున్నారు.

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 31

ప్రారంభం ధర	29.73
ముగింపు ధర	





ప్రత్యేకతతో తయారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
'భారతదేశమంతటి చిట్టి పరిశ్రమల్లో పెద్ద స్థాయిలో సంస్థ
GT. (P) 63176 'Orama' Advtg.

వైద్య గ్రంథములు

(1)ప్రసవవైద్యము రు. 3 (2)అయుర్వేద ఇంజక్షను చికిత్స రు 3 (3)అరేషనువైద్యము రు. 3— ఎం. లలిత, గజుల మండ్యం, (వయా)పడమాపేట—విజ్ఞాపు బల్లా.

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో
SC. 3[illegible]/61 E.P 58/65

వాదిః కాయల అప్పయ్యమ్మ. సా. వీరవరం. ప్రతివాద్లు: గుడాటమామ్మ వ. సా. వీరవరం.

పై డిక్రీ బాకీకి జప్తు అయిన ప్రతివాద్లు తా. వీరవరం గ్రామంలోని జిరాయితి పట్టా 154 సర్వే 149/5 మెర్కవల్లం రు. 1—61ట్లు భూమిన్నీ అందుపై వావంగేట్లి తాతారావు పేర రు. 500 లకు ది. 30—10—61 తేదీన 1 వ ప్రతివాది లేదు పల్లాటి కావరాజ్రావాసిన అస్పాదీనపు తనఖాకులోబర్చి సదరు కోర్టు వారివల్ల ది 8—9—65 తేదీని పగల 11 గం.నుంచి వేలం చేయబడును యితర వివరములు వాది వకీలుగారివద్ద దొరకును. తనఖాకులోబర్చి సర్కారు పాట రు 4000/-లు.

దావరికృష్ణారావు, బి. ఎ. ఎల్. ఎల్. బి., వాది వకీలు, పెద్దాపురం.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి

(1)సీనియర్ వోకేషనల్స్ : జీతము స్కేలు: రు 230—12/50—242/50—10—332/50 మరియు నిబంధనల ననుసరించి సాధారణ అలవెన్సులు.

ఖాళీల సంఖ్య ఏడు (7)

అర్హతలు అభ్యర్థులు (ఎ) 1—7—1965 తేదీ నాటికి 30 సంవత్సరముల వయసుకు మించి యుండరాదు. (బి) గవర్నమెంట్ పాలిటెక్నిక్ నుండి ఎల్. సి. ఇ డిప్లమో గాని లేక దానికి సమానమైనది పొంది యుండవలెను (సి) ప్రభుత్వ శాఖలో లేక పేరెన్నిక గాంచిన ఇంజినీరింగ్ కంట్రాక్టర్స్ సంస్థలలో మూడుసం త్సరముల అనుభవము.

(2) గుమాస్తాలు క్లాస్ I : జీతము, స్కేలు రు 105—5—125—7/50—132/50—5—147/50— ఇ. బి. 5—171/50—10/50—182 — 8—230—12/50/2—242/50 — 10/2—252/50 మరియు నిబంధనల ననుసరించి సాధారణ అలవెన్సులు.

ఖాళీల సంఖ్య : రెండు. (2)

అర్హతలు : గుర్తింపబడిన యూనివర్సిటీ [illegible] డిగ్రీ అండు గ్రాడ్యుయేట్ అండు యుండవలెను. అభ్యర్థులు ఆఫీసు బిస్సిలు, అడిటింగ్ లేక [illegible] ప్రత్యేక విషయములుగా చదివిన [illegible] ప్రముఖ్యత చూపబడును. అభ్యర్థులు [illegible] పాటు అర్హత పొందవలయును. అటు [illegible] డిపార్టుమెంటులు వారిచే విద్యహింపబడు సర్టిఫికెట్లు కలిగి యుండును.

(3) స్టెనోగ్రాఫర్స్ : జీతం స్కేలు : [illegible] చెప్పిన గుమాస్తాలు క్లాస్ I కు తెలిపినట్లుగనే

ఖాళీల సంఖ్య 24

అర్హతలు (ఎ) హయ్యర్ సెకండరీ సర్టిఫికేట్ పరీక్షలో గాని లేక దానికి సమానమైన పరీక్షలలోగాని ఉత్తీర్ణులై యుండవలెను. (బి) ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో షార్ట్ హాండ్‌పందు లోయర్ గ్రేడు, టైపురైటింగ్ పందు హయ్యర్ గ్రేడు పరీక్షలు లేక వాటికి సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులై యుండవలెను

(2) మరియు (3) అయిటములకు వయోపరిమితి 1—7—65 తేది నాటికి 25 సంవత్సరములు మితిమీరరాదు. నిర్ణీత ఫారములలో దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ పర్సనల్, ఎ. పి. ఆర్. టి. సి, మసీదాబాద్, హైదరాబాద్—20 వారికి 30 సెప్టెంబర్ 1965 తేదీన గాని లేక అంతకు ముందుగా చేరవలసినవి దరఖాస్తు ఫారములకు 'ఆంధ్రప్రదేశ్ స్టేట్, రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్'కు చెల్లింపు తుడుచుట్టు రు 1/- విలువ గల పోస్టల్ ఆర్డరు తీసి సదరు అధికారికి పంపి పొందవచ్చును. దరఖాస్తులకై సమ్మ అభ్యర్థనలతో పాటు 23 సె. మీ X 10 సెం మీ సైజులో స్వంత అడ్రసు వ్రాసి 0—25 పైసల స్టాంపు వేసిన కవరు జతచేసి పంపవలయును.

ఎటువంటి కానీ సింగ్ చేసినను అనర్హులు భావించబడును.

హిందూపురం మునిసిపాలిటీ
చుంగీకు నోటీసు

స్టాండర్డ్ స్పెసిఫికేషనుల ప్రకారము స్టాండర్డ్ క్వాలిటీ అల్. సి. పి. హ్యూమ్ పైపులు వివిధ డయామీటరులలో సప్లయి చేయుటకు 8—9—65 తేది సా. 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. ఎస్టిమేటు మొత్తము రు. 5500
2. టెండరు డిపాజిటు రు. 275
3. టెండరు ఫారము ఖరీదు రు. 3

సప్లయి చేయవలసిన కాలము: 3 నెలలు

టెండరు ఫారములు 7—9—65 తేది సా. 4 గంటవరకు సప్లయి చేయబడును.

ఏలూరు 25—8—65 } ప్రెసిడెంట్, సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు.

హిందూపురం మునిసిపాలిటీ
నోటిఫికేషన్

మునిసిపాలిటీకి కావలసిన కొబ్బరినూనె సప్లయికి తేది 13—9—65 సాయంత్రం 4 గంటల వరకు హిందూపురం మునిసిపాలిటీ సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరువారిచే, సీలు వేసినకవర్లలో టెండర్లు అందుకొనబడి, అదే దినము సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. టెండరు డాకుమెంట్లు స్పెసిఫికేషనులు కావలసినవారు సెట్టు ఒకటికి మునిసిపల్ ఆఫీసులో రు 1 (ఒకరూపాయి) చెల్లించి పొందవచ్చును.

1. అచ్చమైన కొబ్బరినూనె 300 కే. జీలు సప్లయి చేయుట.

డిపాజిటు మొత్తము రు. 100/-

హిందూపురం, 25—8—65 } కే రామనాథం, సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
ప్రాజెక్టు డిపార్టుమెంటు
టెండరు నోటీసు నెం. TP/13/65
సవరణ నోటీసు

టెండరునోటీసు నెం : TP/13/65 నందు తెలిపిన మిషనరీల కన్నింటికి సీలువేసిన టెండర్లు దాఖలు చేసికొనుటకు ఆఖరు తేది 30—9—65 వరకు పొడిగింపబడినదని యీ ప్రకటనద్వారా తెలుపబడెనైనది. కాబట్టి యిందుకు సంబంధించిన టెండర్లన్నియు 30—9—65 తేదీన మధ్యాహ్నము 2గంటల వరకు అందుకొనబడి, ఆయా అయిటముల కెదురుగా తెలుపబడిన తేదీలలో మధ్యాహ్నము 3 గంటలకు తెరువబడును.

1. కాంక్రీట్ బ్యాచింగ్ & మిక్సింగ్ ప్లాంట్	30—9—65
2. క్రషింగ్ ప్లాంట్	
3. క్రషింగ్ & స్క్రీనింగ్ ప్లాంట్	
4. స్టీల్ డ్రైనింగ్ బెంచీస్	
5. స్టీల్ యాక్స్ ట్రాక్టర్	1—10—65
6. పవర్ వించ్ 10 టన్ కపాసిటి	
7. స్టీల్ బెండింగ్ మెషీన్	
8. ఆటో మాటిక్ వెల్డింగ్ మెషీన్	6—10—65
9. అల్ట్రా సోనిక్ ఫ్లా డిటెక్టర్	
10. ప్రెస్ రివెటింగ్ ఎక్విప్‌మెంటు	

అయినప్పటికీని పై ఎక్విప్‌మెంటుకంటె కొంత తక్కువ కపాసిటీ గల దేశీయతయారీల ఆఫర్లుకూడా యీ క్రింది పంతకము దారునిచే 31—8—65తేదీ మ. 2 గంటల వరకు అందుకొనబడి, అదే దినము మ. 3 గంటలకు తెరువబడును.

సి సంజీవరావు
సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు రెడ్‌హిల్స్, హైదరాబాద్—4.

EDUCATIONAL

'Account test for : Executive officers. Subordinate officers parts : I, II P. W. D. Deputy inspectors & Headmasters tests, Zilla parishad Employees Account Test. Postal tuition Offered. Prospectus Free. Apply Account test Institute Madras8

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను

ఊరు:	జిల్లా:
భీమునిపట్నం	విశాఖపట్నం
లాడేపల్లి	పశ్చిమ గోదావరి

మేనేజరు ఆంధ్రపత్రిక

ఈదూరు గ్రామ పంచాయితీ
కావలెను

ఈ పంచాయితీకి ఒక గుమాస్తా పోస్టుకు జీతం రు. 72—2—100 మరియు యితర అలవెన్సులతో పనిచేయుటకు రూల్సుప్రకారము SSLC.కి తక్కువ కానటువంటి విద్యార్హతలు కలిగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు సదరు పంచాయితీ కార్యనిర్వాహకాధికారికి గాని లేక వారి అనుమతి పొందినవారికి గాని తే. 15—9—65 ది సా. 3 గంటల వరకు కోరబడుచున్నవి. ఇతర వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గ్రామపంచాయితీ, ఈదూరు, నెల్లూరుజిల్లా.

భారత ప్రభుత్వము
కిలన వేలము నోటీసు

అండమాన్ ద్వీపములనుండి కోయబడిన వివిధరకాల కొత్త కలప సుమారు 550 టన్నులు దిగుమతి అయినది. ఇవి ఇండ్లు కట్టుటకు, ఫర్నిచరు తయారుకు యింకా అనేక పనులకు ఉపయోగమైనది. సుమారు 1 నుండి 6 టన్నులవరకు చిన్నచిన్న లాట్లుగా విడదీయబడి, తేది 9—9—65 ఉ. 11 గంటలవరకు యీ క్రింది పంతకముదారు ఆఫీసునందు, బహిరంగ వేలములో విక్రయింపబడును. ఈ కలప లాట్లు పట్టీ కావలసిన యెడల సప్లయి చేయబడును. ఇతర వివరములకు యీ క్రింది పంతకముదారునితో సంప్రదింప గోరడమైనది.

జె కే మెహతా,
పంతం : Gurian పోస్ట్ : 23795 మద్రాసు—9 } సిస్టెంటు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్. అండమాన్ గవర్నమెంటుటింబరుడిపో.

నోటీసు

విద్యుచ్ఛక్తి వినియోగదార్లు అధిక పొదుపుగా కొరకు, కుప్పూలు జిల్లాలోని నంద్యాల, బనగానపల్లి, కోయిలకుంట్ల మరియు అలగడ్డ తాలూకాకు సంబంధించిన విద్యుత్ శక్తి సరఫరాను బిల్లులు మరియు దాని సంబంధించిన సమస్యలు 1—9—1965న తేది నుండి "ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు కర్నూలు" నిర్వర్తించబడును.

యస్ వెంకటరమణన్,
సూపరింటెండింగు ఇంజనీరు, అనంతపురం.

బహిరంగ ప్రకటన

చిత్తూరు జిల్లా, మదనపల్లి తా. కోసువారిపల్లె గ్రామం సుజరా బలకవాండ్లు పల్లిలో వుండే సమ్మమల్లప్ప మాతో చెప్పుకోవడంలో అలని బావలయిన మదనపల్లి, తాలూకా చిన్న తిప్పసముద్రం గ్రామంలోవుండే పాకుమెంకట్రాయప్పయొక్క భార్యలు అగు లక్ష్మీ కాంతమ్మ, పార్వతమ్మ, మైనరుకొమార్లు అగు పార్థసారథి, రాంమోహన్, మదనమోహన్ రవీంద్ర, ప్రతాప్ వగైరాలకు హక్కుఅను భవము వుండి అన్నులను, ఆస్తి దుర్వినియోగాలకు పరాధీనములు చేసినాడు. యింకా చేయవలసిన పనే ప్రయత్నపడుచున్నాడు. అతనివల్ల ఋణములు యిచ్చిన ఋణదాతలకు హక్కు వుండనేరదనిన్ని, అతనిస్తి పరాధీనములు మైనర్లు వగైరా హక్కుదార్లను బాధించదనిన్ని తెలియజేయడమైనది.

కె భీమారావు, వకీలు. మదనపల్లి, తేది. 5—8—65. చిత్తూరు జిల్లా.

మైసూరు ప్రభుత్వము
No. S.P C /10 90-46/24-8 65
Enquiry No P.S.P 190
August 1965
నోటీసు

గవర్నమెంటు టెక్స్‌టైల్ బుక్ ప్రెస్ మైసూరు— 5 వారికి కావలసిన దేవనాగరి, ఉరుదు, తమిళం, తెలుగు స్టైపులు సప్లయి చేయుటకై సీలువేసిన టెండర్లను స్టోర్స్ పర్చేస్ కమిటీ కార్యదర్శి వారిచే 22—9—65 సా. 4 గంటలవరకు అందుకొనబడును.

టెండర్లు పెట్టదలచినవారు, యిందుకు కావలసిన టెండరు ఫారములకు కార్యదర్శి, స్టోర్స్ పర్చేస్ కమిటీ వారికి దరఖాస్తు చేసి పొందవలెను. టెండర్లు నిర్ణీతఫారములోనే పంపుకొనవలెను. టెండరు ఫారముల అభ్యర్థన వెంట, సదరు ఫారముల ఖరీదు క్రింద రు 15 (పదునైదు రూపాయలు) మాత్రము రొకము పంపుకొనవలెను. ఈ సొమ్ము తిరుగు జమరాదు. టెండరు ఫారములు 21—9—65 మ. 2 గంటలవరకు అమ్మబడును. వీని ఖరీదు క్రింద చెక్కులు, పోస్టేజీ స్టాంపులు, అంగీకరింపబడవు. మరియు ఫారములు వి. పి. గా పంపబడవు.

(సై) అర్డర్
కార్యదర్శి.
స్టోర్స్ పర్చేస్ కమిటీ, 'విక్టోరియాటిక్' బిల్డింగ్, కెంపగౌడరోడ్, బెంగుళూరు— 9.

దక్షిణ రైల్వే - టెండరు నోటీసు

ఈ క్రింది తెలిపిన స్టేషనులో డిపార్టుమెంట్ వారిచే నిర్వహింపబడు ఘంటారశాంకు పాలను సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ఈక్రింది సంతకము దారు నిచే కోరబడుచున్నవి.

వ.నెం.	ఏపేరు	ఘంటారశాల	కాంట్రాక్టు కాలపరిమితి
1.	పాలు సరా	తెనాలి	15—10—1965 నుండి ఒక సంవత్సరము.

1. టెండరుఫారములు జారీయగుటకు ఆఖరుతేది: 13—9—1965
2. ధరావతుసొమ్ము.15/ డివిజనల్ పేమాస్టర్ దక్షిణరైల్వేవిజయవాడవారికి చెల్లించుటకు ఆఖరు తేది ..... 20—9—1965మ3—00గం.లోపు
3. టెండర్లు అందుకొనబడు ఆఖరుతేది ..... 27—9—1965 ,,
4. టెండర్లు తెరువబడుతేది మరియు కాలము.... 28—9—1965 ,,

టెండర్లను నిర్ణీత ఫారములలో,(ఇతరులకు మార్చరాదు) సీలువేసిన కవర్లలో దాఖలు చేయవలెను. సదరు ఫారములకు వాటిఖరీదు క్రింద రు. 5/—లను డివిజనల్ పే మాస్టర్ దక్షిణరైల్వే, విజయవాడ వారికి చెల్లించి (ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు) సదరు రసీదును డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) దక్షిణరైల్వే, విజయవాడ వారికి దాఖలు పరచి ఫారములు పొందవచ్చును. ఈ ఫారములు టెండరు ఫారములో చూచుకొనవచ్చును.

గమనిక : సరఫరా చేయబడు పాలు ఖరీదును ప్రతిరోజు వెంటనే చెల్లింపబడును. దీనిని మార్పు చేయుటకు అవ[illegible]

డివిజనల్ సూపరింటెండెంట్ వి కార్యాలయము, కమర్షియల్ విజయవాడ 28—8—1965

డివిజనల్ సూపరింటెండెంటు, (కమర్షియల్)

తరుగు రాష్ట్రాలకు బియ్యం సరఫరా

ఆంధ్రప్రదేశ్‌లో అనావృష్టి ఫలితంగా సాధ్యం కపోవచ్చని శ్రీ అప్పారావు వెల్లడి

(స్వకీయ విలేఖరి) విశాఖపట్నం, ఆగస్టు 29

ప్రస్తుతం కేరళ, తదితర తరుగు రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేస్తున్న ఆంధ్రప్రదేశ్, అనావృష్టి ఫలితంగా దేశంలో తరుగు ప్రాంతాలకు వేటికీ బియ్యం సరఫరాచేసే స్థితిలో లేకపోవచ్చని రాష్ట్ర మధ్య నిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. అప్పారావు సందేహం అందోళన వ్యక్తపరిచారు

శ్రీ అప్పారావు విశాఖపట్నం జిల్లాలో విస్తృత పర్యటన మూడవసారి ముగించుకున్నారు. మొన్న సాయంత్రం కోటవూరట్ల సమితిలో శాసన సభ్యుడు శ్రీ వీసం పన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ అప్పారావు ప్రసంగిస్తూ అనావృష్టి ఫలితంగా విశాఖ జిల్లాలో వానాకిల్లు పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఈ ఏడాది ఈ జిల్లాలో మున్నెన్నడూ కనీ వినీ ఎరుగని అనావృష్టి పరిస్థితి ఏర్పడింది.

చెరువులు ఎండిపోయాయి. నదులలో నీళ్లు లేవు. పంట లు నాశనమయ్యాయి ఇప్పుడు వర్షాలు కురిసినా మెట్టపైరులు. వేసుకోవడం అసాధ్యం. నాట్లు వేయడానికి కూడా వీలుపడదు.

శ్రీ అప్పారావు కింద్రాడకోడూరులో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దేశంలోని తరుగు ప్రాంతాలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికి వాస్తవానికి రాష్ట్రంలో కొరత వున్నదని అన్నారు. అలా కేరళ రాష్ట్రాలకు ఆహారధాన్యాలు సరఫరా చేయడం మన రాష్ట్రం కర్తవ్యమని [illegible] ఇప్పుడు విశా[illegible] గారం నెంకొల్పబడుతు[illegible] ఆహారోత్పత్తికి సాధక కాల్వ [illegible] ఆయన అన్నారు.

ప్రస్తుత పరిస్థితిని గురించి ఆయన ప్రస్తావించి తన పర్యటనలో జిల్లాలోని అనావృష్టి పరిస్థితులు చూచానన్నారు. చెరకు పంట వెట్టి పంటలు ఎండిపోయాయి. కొంత వర్షం కురిసింది. అయినా పంటలు మెరుగుపడగలవా? అనే విషయంలో ఆయన సందేహం వెల్లడించారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ రాజాపాత్రి సీతారామరాజు హామ్లాడుతూ గోదావరి కాల్వల ద్వారా జిల్లాకు నీరు సరఫరా చేసినప్పటికీ అది నర్సీపట్నం అనకాపల్లి తాలూకాలకు మాత్రమే తోడ్పడ గలదని అన్నారు. ఈ జిల్లాలోని అయిదు సదుల పైనా ఆయిదు ప్రాజెక్టులు నిర్మించడం అవసరమని శ్రీ సీతారామరాజు చెప్పారు. తద్వారా మాత్రమే అన్ని అవసరాలకు నీటి సరఫరా కాగలదని ఆయన వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మంత్రివర్గ సమావేశంలో హామ్లాడుతూ విశాఖ పట్నం జిల్లాను మిగులు జిల్లా చేస్తానని చెప్పారని, త్వరలో ఈ లక్ష్యం సాధింపబడగలదని శ్రీ అప్పారావు వెల్లడించారు.

పెక్కులి ప్రాంతంలో అనావృష్టి

క్షామ నివారణ చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి

నౌపడా, ఆగస్టు 31—రాష్ట్ర మద్య నిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. అప్పారావు పెక్కులి ప్రాంతంలో పర్యటించి అక్కడ అనావృష్టి, క్షామ పరిస్థితులను పరిశీలించారు. ఈ ప్రాంతంలో కొన్ని చెరువులు ఎండిపోయాయి. శ్రీకాకుళం కలెక్టర్, పెక్కులి సబ్ కలెక్టర్ వెంటరాగా శ్రీ అప్పారావు 26 వ తేదీన ఈ ప్రాంతం పర్యటించారు. తాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి, కార్యదర్శి శ్రీ బి. నారాయణస్వామిగారలు మంత్రికి ఒక విజ్ఞాపన మంత్రం సమర్పిస్తూ వెంటనే సహాయ చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. గ్రామాలలో రోడ్లు వేయాలని, పంట చెర్వులను మరమ్మతు చేయాలని భూమి శిస్తు రెమిషన్ యివ్వాలని, చౌక దుకాణాలు తెరవాలని వారు మంత్రిని లభ్యర్థించారు. భూమి శిస్తు ఋణం బకాయిల వేసుకణ వాయి వేయాలని కోరారు.

పంటధార ప్రాజెక్టును వెంటనే అమలు చేయాలని, సోడా గ్యాస్ కర్మాగారం విశాఖలో గాక నౌపడాలో నెలకొల్పాలని కోరారు.

శ్రీమతి బి. నారాయణమ్మ(ఎం. ఎల్. ఎ) సర్వశ్రీ ఎ. జనార్దనరావునాయుడు (పెక్కులి సమితి అధ్యక్షుడు) సీనకంటం పట్నాయక్, ఎస్. లోకనాథం, బి. గురువానాయుడుగారలు కూడా మంత్రిని కలుసుకుని మంత్రికి ఇదే విధమైన విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

పరిస్థితులను అందుకు సంబంధించిన మంత్రులకు వివరించి, తగు చర్యలు తీసుకొనగలమని శ్రీ అప్పారావు ప్రతినిధి వర్గాలకు హామీ ఇచ్చారు.

—:o:—

తెనాలిలో తీపికలు

దుకాణాల వేలం

తెనాలి, ఆగస్టు 27 : తెనాలిలో మొన్న మధ్యాహ్నం డిప్యూటీ కలెక్టరు కార్యాలయంలో శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి (ఆర్. డి. వో.) డి. డి. వో. శ్రీ అబిబుల్లాఖాన్‌గార్ల సమక్షంలో 52 డిపోలు వేలంపాటలు జరిగినవి. నె 1 కి రు. 9,000 ల రూపాయలవరకు పాటలు వచ్చినవి. క్రిందటి సంవత్సరంకంటే నెలకు 1100లు అదనంగా లభించినవి. (స్వ. వి.)

పదు బియ్యం నిల్వల ఉత్తర్వు

రాష్ట్ర ప్రభుత్వంచే సవరణ ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29 : 1964 ఆంధ్రప్రదేశ్ పడ్డు, బియ్యం నిల్వల ప్రకటన ఉత్తర్వుకు రాష్ట్రప్రభుత్వం యీ క్రింది సవరణ జరుపుతూ ఒక ప్రకటన చేసింది.

ఈ ఉత్తర్వులో రెండవ నిబంధనలోని 3 వ ఉపనిబంధనలో యీ వాక్యం చేర్చాలి. 'ఒకటవ ఉపనిబంధనలో తెలిపిన నిల్వదారు ప్రతి సోమవారంలోను తనవద్దగల పడ్డు, బియ్యం నిల్వల గురించి, ఎంతెంత కొన్నది, విక్రయించినది నెలలో మొదటి సోమవారాలకు, రెండవసోమవారాలకు విడివిడిగా వివరాలను ఆ సోమవారపు దాటిన 3 రోజుల లోగా ఒకటవ ఉపనిబంధనలో తెలిపిన అధికారికి వివరాలు తెలియజేయాలి.''

—:o:—

తెలుగులోని ప్రాచీన కావ్యాల ప్రచురణ

రాష్ట్ర సాహిత్య అకాడమీ సంకల్పం

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29—తెలుగు భాషలోని ప్రాచీన కావ్యాలు చౌక ప్రతులను వెలువరించాలనీ, ఆ కావ్యాలను సంక్షిప్త పరచిన రూపాలను, వాటిలోని కొన్ని భాగాలను కూడా ప్రచురించాలనీ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సంకల్పించింది.

అకాడమీ నిఘంటువులు ప్రచురించాలని కూడా సంకల్పించింది. ఆధునికాలలోని పదాలకు, కుమ్మరం, కమ్మరం, స్వర్ణకార వృత్తులకు సంబంధించిన పదాలకు, పల్లె విద్యకు సంబంధించిన పదాలకు, సాహిత్యంలో ప్రయోగాలకు నిఘంటువులు వెలువరించాలని తలపెట్టింది. స్వర్గీయ గురజాడ అప్పారావు వ్రాసిన "అన్నాతుల్కం" నాటకాన్ని కూడా ప్రచురించాలని సంకల్పించింది.

బ్రవున్ సంకలనం చేసిన తెలుగు ఇంగ్లీషు నిఘంటువు ముద్రణలో ఉన్నది.

అకాడమీ ఇంతవరకూ తెలుగులో 24 గ్రంథాలు, ఉర్దూలో 10 గ్రంథాలు ప్రచురించింది. తొమ్మిది గ్రంథాలు ముద్రణలో ఉన్నాయి. మరో 12 గ్రంథాల ప్రచురణకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

—:o:—

శ్రీ కూనపరాజు కృష్ణంరాజు మృతి

ఉండి, ఆగస్టు 29—ప్రముఖ న్యాయవాది, కాంగ్రెసు వాది శ్రీ కూనపరాజు కృష్ణంరాజు గారు వారి స్వగ్రామమందు ఈ నెల 11తేదీని దివంగతులయినారు. వీరు గ్రామ దేవాలయ పునరుద్ధరణ యందును, నారోజీ గ్రంథాలయ నిర్వహణ యందును ఎక్కువ కృషిచేసినారు. వీరివయస్సు 65 సంవత్సరములు వీరికి 5 గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలుగలరు.

సును నిర్ణీతఫారంలో ఒక నెలముందుగా భూస్వామికి అందజెయ్యాలి.

ఈ నోటీసుపై సవ్వీఅభ్యంతరాలను—రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ విచారించి, అవసర మైన ఉత్తర్వులు జారీచేస్తారు.

ధాన్యం దాచేవారిపై కఠిన చర్య: మంత్రి శ్రీ ఎ. సి. హెచ్చరిక

(స్వకీయ విలేఖరి) రాజమండ్రి, ఆగస్టు 31

ధాన్యం దాచేవాళ్లు—వర్తకులైనా, భూస్వాములైనా—వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని, ఆహార శాఖ మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి, గత నాయంకాలం ఇక్కడ గణపతి ఉత్సవాల సందర్భంలో నాలుగు సభలలో మాట్లాడుతూ హెచ్చరిక చేశారు.

జిల్లాలో ఒక పూళ్లో 10 మంది రైతులు 400 బస్తాల ధాన్యం నిల్వచేసి, ఆ నిల్వ సంగతి ప్రకటించకుండా దాచి పెట్టారు, ఆ 400 బస్తాలు అక్రమం పట్టుకోవలసి వచ్చిన సంగతి నిజమే. ఇటువంటి రాజకీయ వాదులు ప్రజాసేవా జన దృష్టితోనూ, అధికారులు బాధ్యతా రహితంగా పనిచేస్తున్నటంతో, పచ్చి మూడు నెలలో ఆహార పరిస్థితులు సమస్యగా ఆయిపోయినదే అంటూ మేము బాధపడుతున్నాము. రైతులు, సర్వజనులు, పని యోగ్యదారులు తోడ్పడేట్లయితే, కొంత మంచి ఫలితం చూపించ గలము. ఎవరికీ బాధ కలుగ కూడదు. ఆంధ్ర రాష్ట్రం ఆహార ధాన్యాల విషయంలో స్వయంపోషకత మిగులు రాష్ట్రం. నాగార్జున సాగర్, శ్రీ శైలం ప్రాజెక్టులు కూడా పూర్తి అయితే, మొత్తంమీద లోనే ఆహార కొరత తీర్చగలం. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గమనించారు. గమనించి, ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి తోడ్పడాలి.'' అని శ్రీ ఎ. సి. అన్నారు.

గోదావరి రైలు రోడ్డు వంతెనపై రోడ్డు వెడల్పు పెంచడం పంగల ప్రస్తావించగా, రైల్వే బోర్డు సాంకేతికులు 18 అడుగుల వెడల్పు రోడ్డుకు పరిమితం అవుతుంది మాత్రమే ఉన్నదని రోడ్డు వెడల్పు పెంచి వీర్తా నా ప్రయత్నం కలిగేట్లు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అవసరం పాలుకాదా అని శ్రీ ఎ.సి. ఎదురు ప్రశ్నించారు.

నాలు వడమల వారు పల్లా వెంకటేశ్వరరావు (ఎం. ఎల్. ఎ) అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన సభలో శ్రీ ఎ. సి. మాట్లాడుతూ, రావలసిన ఆరు డెడ్డర్లు రాగానే రాజమండ్రి వద్ద గోదావరిలో భారీ ప్రవహనం త్వరలో ప్రారంభమయ్యేటట్లు చూస్తానని, పల్లంగుంట్రు, కోండలేశ్వరం వద్ద నాలుగవ ఎత్తాళికి మొదటి పంచవర్షంలో లాకులు బిగించేట్లు చూడగలనని మంత్రి వాగ్దానం చేశారు. ఇక్కడ శ్రీ పిలాటి అప్పారావు సన్మాన పత్రం చదివి మంత్రికి సమర్పించారు.

గోరక్షా సమితి గోశాలను మంత్రి అవిష్కరించారు. దానికి మల్లికార్జునరావు, మంత్రికి స్వాగతం చెప్పారు. సభకు శ్రీ పోరుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

జాంపేటలో 51వ గణపతి వార్షికోత్సవ సందర్భంలో ఏర్పాటైన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. మంగళవారపు పేటలో గణేష్ ఉత్సవాలను కూడా శ్రీ ఎ. సి. ప్రారంభించారు. సభకు వీరభద్రరావు ఎం. ఎల్. ఎ అధ్యక్షత వహించారు. జిల్లాలోగల 8 మంది ఎం. ఎల్. ఎలు హాజరైనారు.

—:o:—

నెల్లూరుకు మంత్రి రామానాయుడు రాక

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 31 : పురపాలక శాఖ మంత్రి శ్రీ నల్లమోతు చెంచురాయనాయుడు, తిరువలివెళ్లి, శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని ఇక్కడికి వచ్చారు. నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి, శ్రీయుతులు శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఏ) జి. సి. కొండయ్య, వంగల్లు కోదండ రామిరెడ్డి, ఆనం వెంకటరెడ్డి, దొడ్డ సూర్యారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, ఎస్. దశరథ రామయ్య, జిల్లా కలెక్టర్ శ్రీనివాసకుమార్, తదితర జిల్లా అధికారులు, పురపాలనాధికారులు మంత్రికి స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ రామానాయుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, మొత్తం 64 పురపాలక సంఘాలకు న్యాయంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేట్లు చూస్తానని, హామీ ఇచ్చారు. కొన్ని మునిసిపాలిటీలు రద్దు అయి ఉన్నవని, కొన్నింటి విషయంలో హైకోర్టు స్టే ఉన్నదని అన్నారు.

నెల్లూరు జిల్లా కావలిలో 1966లో పురపాలక సంఘం ఏర్పాటవుతుంది.

మంత్రికి జి. వెంకయ్యనాయుడు అల్పాహారవిందు చేశారు.

—:o:—

మలేసియా - భారత్ సంబంధాలు మారలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : మలేసియా నుంచి సింగపూర్ విడిపోయినంత మాత్రాన మలేసియాతో భారత్‌కు గల సన్నిహిత సంబంధాలలో ఎలాంటి మార్పు రాలేదని, ఆ సంబంధాలు స్థిరపడి కొనసాగుతున్నవని ఉప విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు రాజ్య సభలో శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు బస్ సర్వీసు

నడపాలని రోడ్డు రవాణా సంస్థ నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 31 : "హైదరాబాదులో బెంగుళూరుకు రోడ్డు రవాణాసంస్థ బస్సు నడుపుతుందని రోడ



ఈ నెల 24 వ తేదీ కాశ్మీర్ పరిసరాలలో ఒక గ్రామంలో పాకిస్తాన్ దుండగులు చాటు గావచ్చి ఒక గుడిసెలో దాగివున్నారని గ్రామీణులన్న తెలసి, భారత సైనికులు ఆ గుడిసెను చుట్టుముట్టారు.

పాకిస్తాన్ - అమెరికా సంబంధాల అనిశ్చిత స్థితి

న్యూయార్క్ టైమ్సు వ్యాఖ్య: ఉభయ దేశాల మధ్య విద్వేషపూరిత వాతావరణం ఏర్పడవచ్చని సూచన

న్యూయార్క్, ఆగస్టు 31 :

పాకిస్తాన్ - అమెరికా సంబంధాలు ఇప్పుడు అనిశ్చయ స్థితిలో ఉన్నాయని న్యూయార్క్ టైమ్సు ఎత్తిచూపింది.

"ఉభయ దేశాల మధ్య సంబంధంలో వామమాత్రంగా ఉన్న సౌహార్దత, పరస్పర నమ్మకం దెబ్బతిని, ఆ సంబంధంలో పెద్ద పెట్టున మార్పులుకలుగని, విద్వేషపూరితమైన వాతావరణం ఏర్పడవచ్చని గాని దారితీసే పరిస్థితి ఏర్పడింది." అని ఆ పత్రిక వాషింగ్టన్ విలేఖరి మాక్స్ ఫ్రాంకెల్ వ్రాశారు.

ఆర్థిక, సైనిక సహాయ కార్యక్రమాలకింద పాకిస్తాన్‌కు 400 కోట్ల డాలర్లు "గుమ్మరించిన" తరువాత, ఆ దేశం పాశ్చాత్య రాజ్యాల దౌత్య నీతికి దూరం అవుతుండటం చూచి, కనీసం స్నేహపూరితము, గౌరవప్రదము అయిన ఎడ్జతిలో ఆ దేశం వ్యవహరించగలదన్న హామీ లభించేవరకూ కొత్త వాగ్దానాలేవీ చెయరాదని అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు అయన తెలియజేశారు.

"పాకిస్తాన్‌ను ముందు అదుకునేందుకు అయ్యే ఖర్చు విషయంలో కనీస వైఖరిని అనుసరించనలసిందిగా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ కొంత విచారంతోనూ, కొంత అగ్రహంతోనూ ఉత్తర్వు చేశారని కూడా అయన తెలియజేశారు.

"ఇది పాకిస్తానీలకు అగ్రహం కలిగించింది. మాస్కో సహా ఇతర దేశాల మద్దతుకోసం వారు విజ్ఞప్తులు చేశారు. వీరి ఈ చర్యలు అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌ను పరితాప కలిపిశాయి." అని శ్రీ ఫ్రాంకెల్ వివరించాడు.

అధ్యక్షుడు శ్రీ జాన్సన్, శ్రీ అయూబ్ ఖాన్ ఇప్పుడు అనిస్థితిలో లేకుండా సుహృన్ముఖి చర్చలు జరిపితే ఉభయ దేశాల మధ్య మైత్రికి నూతన ప్రాతిపదిక రూపొందవచ్చునని సీనియర్ అధికారులు భావిస్తున్నట్లు ఆ విలేఖరి తెలియజేశారు.

హిమశిలా పాతం: 103 మంది మృతి

సియోన్, (స్విట్జర్లాండ్) ఆగస్టు 31 : జెర్మాట్ సమీపంలో ఆల్ప్స్ పర్వతాలలో గల ఒక ఆంకెట్ట నిర్మాణ స్థలంలో నిన్న హిమశిలాపాతం సంభవించడంవల్ల 50 100మధ్య గల సంఖ్యలో కార్మికులు సమాధి అయి పోయారని పోలీసులు వెల్లడించారు.

దాదాపు 50 మంది కార్మికులు హిమశిలా పాతంలో చిక్కుకొనిపోయినట్లు తొలి వార్తలు తెలియజేస్తున్నవి. ఈ ఘోర సంఘటన జరిగే సమయాన అనకట్ట నిర్మాణ స్థలంలోని శిబిరాలలో నూరుమంది కార్మికులు వున్నారని పోలీసులు చెప్పారు.

సహాయక చర్యలు వెంటనే ప్రారంభమయ్యాయి. రెండుగంటలతర్వాత రెండు డోలను మంచులో నుంచి తీయకలగారు.

ఇంకా ప్రాణాలతో వున్న వారిని రక్షించడం కోసం అత్యంత శక్తివంతమైన మట్టిని త్రవ్వే యంత్రాలను ప్రమాద ప్రాంతానికి తరలించారు. ఇంతవరకు గాయపడిన ముగ్గురిని అసుపత్రిలో చేర్చారు.

గోదావరిలో పంటు ప్రమాదం

ఇరువురు మృతి : ముగ్గురి జాడ తెలియని వైనం

రాజమండ్రి, ఆగస్టు 31: పశ్చిమగోదావరి జిల్లాలోని కౌరంగాబాద్‌ఘాట్ వద్ద గత శనివారం జరిగిన ప్రమాదంలో ఒక స్త్రీ, ఆమె మూడేండ్ల కూతురు గోదావరిలో మునిగి పోయారని మరో ముగ్గురు జాడ తెలియడం లేదని విస్వ ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

రెండులారీలను పంటు పై గోదావరి దాటిస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

సమైక్యంగా రోదసీ పరిశోధనలు

ప్రపంచ రాజ్యాలకు జాన్సన్ విజ్ఞప్తి

జాన్సన్‌సిటీ, ఆగస్టు 29: రోదసీ పరిశోధనలో అన్నిరాజ్యాలు సమైక్యంగా కృషి చేయాలని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు తిరిగి విజ్ఞప్తి చేశారు.

——:o:——

శిస్తు వసూళ్లు అన్యాయాంతం

గుణదల గ్రామమునకు సంవత్సరం జైలు శిక్ష

విజయవాడ, ఆగస్టు 29 : గుణదల గ్రామమునకు గత 6 సంవత్సరాలుగా శిస్తు వసూళ్లు ప్రభుత్వానికి జమకట్టకుండా వాడుకున్నాడనే నేరానికి నిన్నటిరోజు విజయవాడ జ్యూడిషల్ (మున్సిఫ్) మేజిస్ట్రేటు, శ్రీ బి. సుందరలాల్ ఐ.పి.సి. 409 సెక్షన్ క్రింద ఒక సంవత్సరం జైలుశిక్ష విధించారు. ఆయన తమ తీర్పులో 6 సంవత్సరాలపాటు ముద్దాయి వసూళ్లు, జమలు ఎప్పుడు తనిఖీ చేయలేదని, అందువల్ల సైతం అధికారులు ఎందువల్ల యింతకాలం తెక్కలు తనిఖీ చేయకుండా నిర్లక్ష్యంగా వున్నారో అనే విషయం యింకా కుట్టుగా ధర్యాప్తు చేయవలసిన అవసరంవుంది అని పేర్కొన్నారు.

ఇంతసొమ్ము అన్యాయాంతం చేసినా ముద్దాయి ఎంతో బీదవాడుగావున్నకారణం చేత ఆ డబ్బులో ఎక్కువభాగం వెనకాల వున్నవారి కెవరికో ముట్టివుంటుందనికూడా ఆయన తమ తీర్పులో పేర్కొన్నారు.

తహసీల్దారు పెట్టిన ప్రయివేటు కేసు ఫలితంగా యీ నేరం వివారణకు వచ్చింది.

——:o:——

శాంతియుతంగా పరిష్కరించాలి

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ సూచన

జాన్సన్ సిటీ, ఆగస్టు 29 : కాశ్మీరులోని ప్రస్తుత సంఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించాలని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు ప్రకటించారు.

ఈ సమస్యపై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేస్తున్న యత్నాలపట్ల ఆయన తన సంతృప్తిని ప్రకటించారు.

——:o:——

చికిత్స నిమిత్తం సుందరయ్య మాస్కోయాత్ర

వెంటనే వెళ్లేందుకు డా॥ రామచంద్రారెడ్డికి అనుమతి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 31: పెరోల్ మీద విడుదల చేయబడిన అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్యతోపాటు మాస్కో వెళ్లి తిరిగివచ్చే వరకూ ఆయనవెంట ఉండేందుకు శ్రీ సుందరయ్య సోదరుడు డా. పి. రామచంద్రారెడ్డికి కేంద్రప్రభుత్వం అనుమతి ఇచ్చాయి.

శ్రీ సుందరయ్య ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్నారు. భార్య, సోదరుడు డా. రామచంద్రారెడ్డి వెంటలాగా సెప్టెంబరు 1 వ తేదీన మాస్కోకు వెడతారు.

డా॥ రామచంద్రారెడ్డి నేటి రాత్రి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

రెడ్‌షర్ట్ నాయకునిపిష్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 29: పశ్చిమపాకిస్తాన్ ఏర్పాటు విషయమై భారత ప్రభుత్వం ప్రజలు మద్దతు వచ్చినట్లు అయితే భారత దేశం సందర్భంచటానికి రెడ్‌షర్ట్ నాయకుడు ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్ యత్నపడు తున్నట్లు పార్లమెంటు సభ్యుడు శ్రీ కమలనాథ్ తివారీ అన్నారు.

51 మంది పాక్ సైనికుల హతం

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : యూరికి దక్షిణంగాగల యుద్ధనియంత్రణరేఖదాటిన భారత భూభాగదళాలు 200 చదరపుమైళ్ల పరిధిగల ప్రాంతంలో పాక్ దుండగులు పరివేసి ఆక్రమణలో నిమగ్నమై వున్నవి.

పోలీస్ కథనం, దాని పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న వాకేటు భారత సేనలు నిర్వహించి చేపట్టి వుంటాయి.

భారత సైనికులు గమనించిన మేరకు సుమారు 62 మంది పాక్ దుండగులు మాత్రమే మిగిలివున్నారని, మరి 51 మంది గాయపడ్డారని తెలుస్తున్నది. వీరిలో ఇంకా పెద్దమంది పరారయివుండవచ్చని, గాయపడడంవల్ల బరువుతగ్గిన నేటి ఓడలు ఎక్కడ అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఒక పాకిస్తానీ మేజర్, మరి 13 మంది సైనికులు(గుర్ఖా రాయ్‌ఫల్‌వారు) చనిపోయారు. భారతపక్షాన 14 మంది పరారయివుండగా, గాయపడినవారు బహుమంది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌నుండి పారిపోవాలని దుండగులు ఉద్దేశిస్తున్నారని, పోలీసు కథనం తూర్పున భద్రతాదళాలు వారికి మధ్య కాల్పులు జరిగినవని తాజా వార్తలవల్ల తెలుస్తున్నది.

గత 24 గంటలలో రెండు పెద్దసంఘర్షణలు, కొన్ని చిన్న సంఘర్షణలు జరిగినవని, వీటిలో పెక్కుమంది పాక్ దుండగులు హతులైనారని రక్షణమంత్రిత్వశాఖకు అందిన భారత వార్తలవల్ల తెలుస్తున్నది.

200 మంది పాక్ దుండగులబృందం ఆగస్టు 29 వ తేదీన దక్షిణరంగంలో రెండువైపులనుంచి కాల్పులను ఎదుర్కొన్నప్పుడు, వారికి చాలా నష్టం కలిగింది. చనిపోయిన 49 మంది శవాలను, ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని వదిలిపెట్టి మిగిలిన దుండగులు చిన్నసుటాలుగా ఎడిపోయి అడవులలోకి పారిపోయారు.

అదేరోజున కాశ్మీర్‌లోయలో జరిగిన మరొక పెద్దసంఘర్షణలో 27 మంది పాక్ దుండగులు హతులైనారు. మిగిలినవారిలో చాలామంది గాయపడ్డారు. ఈ కాల్పులు జరిగిన స్థలానికి చేరుకోగా 39 మంది దుండగుల శవాలను అక్కడ చూసినట్టు గ్రామస్థులు వార్తలందించారు.

మరి 18 మంది పాక్‌దుండగులు పట్టుబడ్డారని, వారిలో 17 మందిని పోలీసు స్వేచ్ఛ సమావేశంలో కాల్పుల ఆపరేషన్ పట్టుకున్నారని, గత 24 గంటలలో వచ్చిన వార్తలు సూచిస్తున్నవి.

పాక్ సైనికులచే 21 మంది గ్రామీణుల వధ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : తమ ఉనికిని గురించిన సమాచారాన్ని భారత సైనికులకు తెలిపారనే అనుమానంతో వైజులుకాశ్మీర్ లోయలో ఫోగామ్ గ్రామంలో 21 మందిని పాక్ సాయుధ సైనికులు దారుణంగా వధించి నట్టు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాక్‌దుండగులు తమ విజయానికి మురిసి పోతున్నంతలో భారత భద్రతాదళాలమాటుగా వచ్చి వారిపై దాడిచేసి 36 మంది పాక్ సైనికులను హతమార్చారు.

ఆగస్టు 8 వ తేదీన వౌగామ్ గ్రామం నుంచి కొందరు బాలికలు పంటచేలకోసం సమీపంలోని అడవికి వెళ్లగా, అక్కడ దాగుకొనివున్న ఈ పాక్ దుండగులను కనుగొన్నారని, ఆ బాలికలు గ్రామానికి తిరిగివచ్చి తమ తలిదండ్రులకు ఈ విషయం తెలుపగా, వారు అధికారులకు ఈ సమాచారం తెలియజేశారని తెలుస్తున్నది.

వెంటనే గట్టి సైనికబలగాన్ని అక్కడకు పంపారు. కాని అంతలో అయుధాలు, మందుగుండుసామాగ్రి విడిచి దుండగులు పారిపోయారు.

మరునాడు సాయంకాలం దుండగులు ఆకస్మికంగా గ్రామాన్ని నలుదెసలనుంచి చుట్టుముట్టి, ఇండ్లను దోచుకున్నారు. ఈ దుండగులు గ్రామీణులను చుట్టుముట్టి 21 మంది గ్రామీణులను తుపాకులతో కాల్చి చంపారు. తరువాత వారు గ్రామానికి నిప్పు పెట్టి దోచుకున్నవస్తువులతో పట్టుకుపోయారు.

అగ్నిజ్వాలలనుచూసి భారత గస్తీదళాలు వెంటనే అక్కడకువచ్చి దుండగులను ఎదుర్కొన్నవి.

ఈ సంఘర్షణలో 36 మంది పాక్ సైనికులు మరణించారు. పెక్కుమంది గాయపడ్డారు.

మరణించినవారి భౌతికకాయాలనూ, దోచుకున్న వస్తువులను వదలిపెట్టి మిగిలిన దుండగులు పారిపోయారు.

మరునాడు ఉదయం భారతసేనలు గ్రామస్థులు అస్తులను వారికి అప్పగించారు.

——:o:——

రైల్వే అనుబంధపద్దు: లోకసభకు సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : మద్రాసు—విజయవాడల రైలుమార్గ విద్యుదీకరణ పథకాన్ని కూడా చేర్చుతూ, రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభకు 1965—66 సంవత్సరపు అనుబంధపద్దును సమర్పించారు.

ఇందులో రూర్కెలా, దుర్గాపుర్ మధ్య మార్గాన్ని కాన్పూర్—అంబ్లా, సెక్షన్‌ను విద్యుదీకరణం విషయంలో యింకాముందుగా చర్యకు పూనుకోవాలనే ప్రతిపాదన కూడా వున్నది.

ఈ అదనపు పద్దులలో సికిందరాబాదు—గుమ్మడిపూడి మధ్య జంటరైలుమార్గ ప్రతిపాదన కూడా వున్నది. ఇదొక్కటే మద్రాసు—విజయవాడల మధ్య దక్షిణరైల్వేలోవున్న జంటరైలుమార్గం.

రాజమండ్రి మునిసిపల్ ఎన్నికలు

వివిధ పార్టీల సన్నాహాలు

రాజమండ్రి, ఆగస్టు 30 : వారం రోజులుగా మునిసిపల్ ఎన్నికల సందడి మండలాలూ సన్నద్ధతలతో ప్రారంభమైంది, కాంగ్రెసు అధికారికంగా కాకపోయినా రాష్ట్ర—జిల్లా పెద్దల ఆశీర్వచనంతో పటిష్టంగా అన్ని వార్డులలో పోటీ చేస్తుందనీ, సుజరాటీ బాగా తెచ్చుకోగలదనీ అనుకుంటున్నారు. కొందరు అసంతృప్తి వాదులూ, ప్రజాపార్టీ, జనసంఘం, కమ్యూనిస్టుపార్టీల రెండు వర్గాలూ కలయికకు కాకపోయినా కాంగ్రెసును వోడించే ఆశయంతో ఎన్నదాలకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది. సెప్టెంబరు 4, 6, 7 నాలు నేపన్ను, 28 పోలింగు వుంటుందనీ, ఎన్నికల కనాలు 28 శనివారం బయట పెడతారనీ తెలుస్తున్నది. (స్వ. వి.)

కాశ్మీర్‌లో పాక్ కుట్ర: లెబనాన్ పత్రిక వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : ప్రత్యక్షంగా యుద్ధరంగంలోకి దిగుముందు కాశ్మీర్‌లో భారత్ బలాలను ప్రదర్శనపెట్టి, జన, వస్తు నష్టాలను వాటిల్లజేయడమే పాకిస్తాన్ యిప్పుడు చేస్తున్న దుష్టత్వల వెనుకనున్న దురుద్దేశమని, "లలను అల్ రిఫ్" అనే లెబనీను వారపత్రిక ప్రకటించిన ఒక వ్యాసంలో వివరించింది. లెబనాన్‌లో అత్యధిక ప్రచారంగల యీ పత్రిక బీరూట్‌నుంచి వెలువడుతున్నది.

ఆ వ్యాసం యింకా యిలా వివరించింది : "కరాచీ యీ అక్రమ ప్రవేశకారులను వారి దుష్టత్వాలను మొదటినుంచీ బలపరుస్తున్నదీ అన్న విషయం అందరికీ తెలుసును. అందరమూ దాగని అంగీకరిస్తాము. అందుకు వేరే సాక్ష్యమక్కరలేదు. ఈ అక్రమ ప్రవేశకారులు వాడుతున్న, వారివద్దనుంచి పట్టుబడిన అయుధాలు పాకిస్తాన్ సైనికుల అయుధాలు ఒకేలవైన తయారీ గలవి."

పదమూపంపిల్ అనే ఉర్దూ దినపత్రిక (ఢిల్లీనుంచి వెలువడుతున్నది. ఆ పత్రిక సంపాదకీయంలో నేడు "పాకిస్తాన్‌కు శ్రీనగర్‌పాలు కాశ్మీర్ ప్రజలు 1947లో చెప్పినంతలో నిజమేమో చెప్తారని" పేర్కొనింది.

"పాక్ పౌరులు తాము ముసల్మానులనని ప్రకటించుకుంటున్నారుకాని, వారు రుస్తీముల్లైన జమ్మూకాశ్మీర్ వాసులను తమ దురాక్రమణకు, దుర్భుద్ధికు, తుపాకీ గుళ్లకు ఎంచేస్తున్నారు" అని ఆ పత్రిక తీవ్రంగా విమర్శించింది.

గంగానదీ జలాలపై పాకిస్తాన్‌కు హక్కులేదు

డాక్టర్ కె. యల్. రావు స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29: గంగానది అంతర్జాతీయ నది అని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో వాదాన్ని పరికరాదని కేంద్ర నీటిపారుదల మంత్రి డా. కె. ఎల్. రావు అంటారు.

న్యూఢిల్లీకి ఏళ్ళెయిందు డా. రావు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ గంగా నది ఖచ్చితంగా భారత దేశానికి చెందిన నది అనీ పాక్ వాదన అతిశయోక్తితో కూడుకొని ఉన్నదని అన్నారు. గంగా నదిలో ప్రవహించే నీటిలో కేవలం అరశాతం మటుకే పాకిస్తాన్‌లో ఉన్నది. కాబట్టి యీ విషయంలో వివాదం లేవదీయాలని పాకిస్తాన్ ప్రయత్నించడం సహేతుకం కాదు. ఒక వేళ పాకిస్తాన్ ఏ విధంగానయినా వివాదం లేవదీయదలుచుకొంటే అది గంగానది నీటి వినియోగం విషయంలోనే చేయాలి అని కేంద్ర విద్యుచ్ఛక్తి మంత్రి అన్నారు.

చైనా దాడులు

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : "మే 14,1965 తర్వాత కొత్తగా భారత్‌పై చైనా ఎట్టి దురాక్రమణ ప్రవేశమూ చేయలేదు" అని రక్షణమంత్రి శ్రీ చవాన్ శ్రీ వాజపాయీకి జవాబు చెప్పారు.

ఏయుత్సాంకు ఆఫ్రో ఆసియా పోలీసుదళం

భారత్ ప్రతిపాదనకు పెద్దదేశాల హర్షం: రాజ్యసభలో శ్రీ దినేష్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : వియత్నాంలో ఆఫ్రో ఆసియన్ పోలీసు దళాన్ని ఏర్పాటు చేయాలన్న భారత్ ప్రతిపాదనపై పెద్ద దేశాలు అభిప్రాయాలు వ్యక్తపరిచాయని విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో ఈ విషయాన్ని తెలియజేస్తూ భారత్ ప్రతిపాదనపై పెద్ద దేశాలు తమ అభిప్రాయాలు వ్యక్తపరిచాయని చెప్పారు.

శ్రీ జి. ఎం. షాన్ అడిగిన ప్రశ్నకు అయన సమాధానమిస్తూ, వియత్నాం సమస్యనుగురించి చర్చించడానికి విజయ రాజ్యాల సమావేశాన్ని జరపే ప్రతిపాదన లేదని అన్నారు.

శ్రీ బి. కె. పి. సిన్హా అడిగిన మరొక ప్రశ్నకు శ్రీ సింగ్ జవాబిస్తూ, హనోయ్‌లో ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, సోవియట్ ప్రధాని మధ్య వియత్నాంపై జరుగుతున్న చర్చల విషయమై పత్రికలలో వచ్చిన వార్తలను మించి స్పష్టతకోసం కొత్తగా ఏమీ తెలియదని చెప్పారు. బ్యూరాబ్యూరమితి ప్రధాన కార్యదర్శి కొత్త ప్రతిపాదన చేసినట్లు కూడా ప్రభుత్వానికి తెలియదని అయన అన్నారు.

వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని సాధించాలని సమితి ప్రధాన కార్యదర్శి అవుత వెంటతున్న విషయం వాస్తవమని, అయా ప్రభుత్వాలలో ఆయన ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని శ్రీ సింగ్ వివరించారు.

భారత్ ప్రతిపాదనపై సమ్మతి అభిప్రాయాలను వ్యక్తం చేసిన దేశాల పేర్లను వెల్లడించడానికి అయన నిరాకరించారు. వియత్నాం నుంచి అమెరికా సేనల ఉపసంహరణ సంపూర్ణంగా జరగాలని మంత్రివాలో వీట్‌కాంగ్‌కు ప్రాతినిధ్య ఇవ్వరాదని అమెరికా ఇటీవల కొత్తగా చేసిన ప్రతిపాదనల విషయంలో భారత ప్రభుత్వంతో సంప్రదించడం జరిగినదా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

దానికి శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ జాతీయ విమోచన సంఘటన (వీట్‌కాంగ్) లేనట్లే చర్చలు జరపడంవల్ల ఎలాంటి ప్రయోజనం వుండబోదని వియత్నాంపై ఏవిధంగా పరిష్కారాన్ని కుదుర్చుకున్న వారికి ప్రాతినిధ్యం యివ్వాలని చెప్పారు.

శ్రీ సి. డి. పాండే ప్రశ్నకు సమాధానమిస్తూ శాంతియుత పరిష్కారానికి చైనా అనుకూలంగా లేదని, ఉత్తర వియత్నాంకు సంబంధించినంతవరకు దాని ప్రధానమంత్రి వాలుగు సూత్రాలుగల ఒక ప్రతిపాదనను చేశాడని వివరించారు.

——:o:——

రాజమండ్రి మునిసిపల్ ఎన్నికలు

వివిధ పార్టీల సన్నాహాలు

రాజమండ్రి, ఆగస్టు 30 : వారం రోజులుగా మునిసిపల్ ఎన్నికల సందడి మండలాలూ సన్నద్ధతలతో ప్రారంభమైంది, కాంగ్రెసు అధికారికంగా కాకపోయినా రాష్ట్ర—జిల్లా పెద్దల ఆశీర్వచనంతో పటిష్టంగా అన్ని వార్డులలో పోటీ చేస్తుందనీ, సుజరాటీ బాగా తెచ్చుకోగలదనీ అనుకుంటున్నారు. కొందరు అసంతృప్తి వాదులూ, ప్రజాపార్టీ, జనసంఘం, కమ్యూనిస్టుపార్టీల రెండు వర్గాలూ కలయికకు కాకపోయినా కాంగ్రెసును వోడించే ఆశయంతో ఎన్నదాలకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది. సెప్టెంబరు 4, 6, 7 నాలు నేపన్ను, 28 పోలింగు వుంటుందనీ, ఎన్నికల కనాలు 28 శనివారం బయట పెడతారనీ తెలుస్తున్నది. (స్వ. వి.)

తెల్ల వెంట్రుకలుండవు

నెరవడం మాకు అర్థంకాదు. కానీ "మా కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వానిని నల్లగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞానకళక్కి, వంటిమాపున్నదిగనుకుంటు. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం చేకూర్చ డబ్బు వాపసు. ధర రు 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

ది బెస్ట్ ఇండియా ఆర్య వైశ్యసమాజంవారి ప్రకటన

అడ్డు అడ్రసు : 177 నేతాజీసుభాష్‌చంద్రబోస్ రోడ్, మద్రాసు — 1.

ఆర్య వైశ్య భగవత్ భక్తులు తెల్లరకు తెలియజేయడం విధిగా, వైశ్యసమాజమువారు (తిరుపతి) తిరుమలలో జరుగు శ్రీవారి బ్రహ్మోత్సవ సమయమున వైశ్యుల సమారాధన నిజ కూటము నందు 7-9-65 మొదలు 5-10-65 వరకు జరుపు తదియారాధన (లేక సమారాధన)కుగాను చందాలు సమాలు చేయుటకు, జరుగు పుణ్యకార్యములకు ఈ క్రింద వివరించియుండు నా ఇలాకావారిని ప్రత్యేకముగా విచ్చేయమని కోరుచున్నాము. గన భక్తులు అందరు వైశ్యాలవద్ద చందాలు వసూలు చేయుచూ తదియారాధనకు లేక సమారాధన జరుగుటకు సహకరించి పుణ్యమును పొందవలయునని కోరుచున్నాము.

(1) గంధి సత్యనారాయణశెట్టి (2) కాశంశెట్టి శ్రీరాములుశెట్టి (3) కంకిపాటి రఘురాములుశెట్టి (4) K విజయకుమార్ శెట్టి 5. T.V. సుబ్బారాయులుశెట్టి (6) కంకిపాటి శ్రీరాములుశెట్టి

N B : చందాలు పంపగోరువారు యీ క్రింద నిలయమునకు పంపవలయును.

No. 177, N. S. C. Bose Road, MADRAS—1.

గౌరవ కార్యదర్శి, నాదెళ్ళ సంపత్తు శెట్టి.

SWASTIK

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

ఈ సంవత్సరమునందు రెండవయేడాది లేక మూడవయేడాది డిగ్రీకోర్సులకు ప్రమోషనులు పొందకపోవుటవలన 1965 జూలైలో మొదటియేడాది లేక రెండవయేడాది డిగ్రీ తరగతులకు ప్రవేశము యివ్వబడినవారి కొరకై 1965 సెప్టెంబరులో నడుపబడిన మొదటి యేడాది, మరియు రెండవయేడాది డిగ్రీపరీక్షలకు హాజరు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకై దరఖాస్తులు అందుకొనబడు ఆఖరుతేదీ ప్రస్తుతము 3 సెప్టెంబరు 1965 వరకు పొడిగింపబడినది. ఈ పొడిగింపు వ్యవధి యిచట అభ్యర్థులకు వర్తించదు

మరియు క్రొత్త రెగ్యులేషనుల ప్రకారమున్న పాతరెగ్యులేషనుల ప్రకారమున్న 1965 సెప్టెంబరులో జరుపబడవలసియున్న మూడుయేండ్ల డిగ్రీపరీక్షలు (బి. ఏ., బి. ఎస్‌సి, బి. కామ్. మరియు బి. ఎస్‌సి. హోమ్‌సైన్స్) వాయిదా వేయబడినవి. ఈ పరీక్షలు ప్రారంభింపబడు క్రొత్తతేదీలు యీ క్రింద ప్రకారము వుండగలవు.

వరుస నెం.	పరీక్ష పేరు	పరీక్ష ప్రారంభింపబడు క్రొత్తతేది
1.	మూడుయేండ్ల డిగ్రీ బి. ఏ. (స్పెషల్) బి. ఏ./బి.ఎస్‌సి. (జనరల్) బి. ఎస్‌సి., బి. కామ్; పార్టు I. మొదటియేడాది బి. ఏ. పరీక్ష (స్పెషల్) బి. ఏ./బి. ఎస్‌సి. (జనరల్) బి. ఎస్‌సి. (స్పెషల్) మరియు బి. కామ్. పార్టు I. బి. ఎస్‌సి. (మూడు యేండ్ల డిగ్రీ) హోమ్‌సైన్స్ : పార్టు II (మెయిన్)	20—9—1965
2.	బి. ఏ. (స్పెషల్) బి. ఏ./బి. ఎస్‌సి. (జనరల్) బి. ఎస్‌సి. (స్పెషల్) మరియు బి. కామ్. పార్టు I రెండవయేడాది పరీక్ష.	21—9—1965
3.	మూడుయేండ్ల డిగ్రీ బి. ఏ. (స్పెషల్) బి. ఏ./బి. ఎస్‌సి. (జనరల్) బి. ఎస్‌సి. మరియు బి. కామ్. పార్టు II మరియు బి. ఏ. (స్పెషల్) బి. ఏ./బి. ఎస్‌సి. (జనరల్) బి. ఎస్‌సి. (స్పెషల్) మరియు బి.కాం.పార్టు II మొదటియేడాది పరీక్షలు.	27—9—1965
4.	బి. ఏ. (స్పెషల్) బి. ఏ./బి. ఎస్‌సి. (జనరల్) బి. ఎస్‌సి. (స్పెషల్) బి.కామ్. పార్టు II రెండవయేడాది పరీక్షలు.	28—9—1965

ఇతర పరీక్షలు ప్రారంభింపబడు తేదీలు యేవియు మార్చబడలేదు. ఆ పరీక్షలన్నియు, యిదివరకే తెలుపబడిన తేదీల ప్రకారము జరుపబడును.

(అర్థరు ప్రకారము)

యూనివర్శిటీ ఆఫీసు, తిరుపతి 23—8—65.

ఎస్. పార్థసారథి, ఇన్‌ఛార్జి రిజిస్ట్రారు

ఈ బిడ్డల భవిష్యత్తుకై మీరు అదాచేయవద్దా? వారి భవిష్యత్తు మీ చేతులలో ఉంది.

నెలసరి రు 5/-ల వాయిదాలపైగాని, అందుకు సరియైన గుణములోగాని రికరింగ్ డిపాజిట్ అకౌంట్ ప్రారంభించండి.
అది ఈ క్రింది విధముగా పెరగగలదు.

కాలపరిమితి	నెలసరి కట్టవలసిన మొత్తములపై			
	రు. 5.	రు. 50.	రు. 100.	రు. 500.
	రు	రు	రు	రు
12 నెలలు	61	617	1234	6170
24 నెలలు	127	1273	2541	12,735
36 నెలలు	197	1974	3941	19,740
48 నెలలు	271	2714	5421	27,140
60 నెలలు	354	3544	7081	35,445
72 నెలలు	440	4400	8800	44,000
84 నెలలు	536	5361	10,721	53,615
96 నెలలు	635	6351	12,703	63,515
108 నెలలు	750	7500	15,000	75,000

వడ్డీ కాలపరిమితినిబట్టి అర్థ సంవత్సరపు కాంపౌండు సొలుకు మధ్యన 5¼% నుండి 7% వరకు లభించును.

ఫిక్సెడు డిపాజిట్లపై 5½% p. a. నుండి 7½% p. a. వరకు కాలపరిమితినిబట్టి వడ్డీ రేట్లు యివ్వబడును.

సేవింగ్స్ బ్యాంక్ కాతాలపై నెలసరి కనీసపు మొత్తములమీద 4% p. a. వడ్డీ యివ్వబడును. సేవింగ్స్ బ్యాంక్ మరియు కరెంటు అకౌంటు కాతాలు గలవారికి వారి పేర్లతో మా బ్రాంచీలపై యివ్వబడిన చెక్కులు తరచుగా వసూలు చేయబడును.

వివరములకు మా 100 బ్రాంచీలలో మీకు సమీపంలోవున్న ఏ బ్రాంచీతోనైనను సంప్రదించండి

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: 11/526, సుల్తాన్‌బజార్, హైదరాబాదు (A.P.)

హైదరాబాద్, వరంగల్, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు—ప్రజల పిలుపు మేరకు

పర్యటన కార్యక్రమము

మీ జబ్బులన్నింటికి

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్యవాచస్పతులని సంప్రదించండి

హైదరాబాద్ : 1 సెప్టెంబర్ (సా. 4.00 నుండి రా. 7.30), 2 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 1.00 వరకు సా. 4.00 నుండి రా. 7.30) తాజ మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్, ఫోన్ :

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ షష్ఠి బుధవారం

1965 సం. సెప్టెంబరు 1 బుధవారం బుధ॥ షష్ఠి: సా. 3—45; వేళల: తె. 3—29; వర్జ్యం: ఉ. 8—38 మొదలు 10—16 వరకు.

1965 సం. సెప్టెంబరు 2 గురువారం గురు॥ సప్తమి: వ. 3—55; అమావాస్య: తె. 4—32; వర్జ్యం: ఉ. 7—40 మొదలు 9—20 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

గ్రీస్‌లో రాజకీయ ప్రతిష్టంభన

—:o:—

గ్రీస్‌లో రాజకీయ ప్రతిష్టంభన ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నది

అప్పటి ప్రధాని శ్రీ ఏపాండ్రూకు, రాజుకు తగాదా రావడంతో అక్కడ ఈ పరిస్థితి ఏర్పడింది ఆ తర్వాత రెండు ప్రభుత్వాలు ఏర్పడి, రెండు ప్రభుత్వాలూ కూలిపోయాయి

రాజుకు, ఏపాండ్రూకు తగాదా రక్షణ మంత్రిత్వ శాఖను గురించి వచ్చింది. తన మంత్రివర్గంలోని రక్షణ మంత్రిని తొలగించడానికి అనుమతిం వలసినదిగా శ్రీ ఏపాండ్రూ రాజును కోరారు రాజు అందుకు అంగీకరించారు శ్రీ ఏపాండ్రూ పదవిని తామే స్వీకరిస్తామన్నారు. అందుకు రాజు అంగీకరించలేదు ఇది తగాదాకు ఒక కారణం

రెండో కారణం కూడా వుంది అది కూడా సైన్యానికి సంబంధించింది. సైన్యంలో మితవాద వర్గానికి చెందిన వారిని శ్రీ ఏపాండ్రూ తొలగిస్తూ వచ్చారు ఇది రాజుకు గాని, అప్పటి రక్షణ మంత్రికి గాని ఇష్టంలేదు పైగా ఈ సైన్యంలో "అస్పిడ్" అన్న రహస్య నామంతో ఒక రహస్య సైనిక కోటరం పని చేస్తున్నది ఈ కోటరంతో ఏపాండ్రూ పుత్రునకు సంబంధంవున్నదని వదంతి. ఇది అతివాద కోటరం. దీనితో ఏపాండ్రూకు కూడా సంబంధం వున్నదంటారు. అయితే తండ్రీ కొడుకులు ఇద్దరూ ఈ వందతులను, ఆరోపణలను ఖండించారు. కాని రాజునకు నమ్మకం కుదరలేదు. అయిన ఏపాండ్రూకు రక్షణ మంత్రిత్వ శాఖను అప్పగించడానికి తిరస్కరించారు శ్రీ ఏపాండ్రూను బర్తరఫ్ చేశారు.

రాజు చేసిన ఈ పనితో గ్రీస్‌లో రాజ్యాంగ విషయమైన ప్రతిష్టంభన ఏర్పడింది. పార్లమెంటు గొప్పా? రాజు గొప్పా? అన్న సమస్య ఏర్పడింది. రాజు శ్రీ నోవస్ చేత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించారు గ్రీస్‌లో ఏలుదోళ్ల ఏపాండ్రూను బలపరుస్తూ ప్రజలు ప్రదర్శనలు చేశారు పార్లమెంటులో శ్రీ నోవస్ ప్రతిపాదించిన విశ్వాస తీర్మానం వీగిపోయింది

తర్వాత ఇంకో ప్రభుత్వం ఏర్పడింది. శ్రీ సిరిమోకాస్ ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఈ ప్రభుత్వం కూడా పార్లమెంటు విశ్వాసాన్ని పొంద లేక పోయింది అయిన ప్రభుత్వం కూడా ఇప్పుడు రాజీనామా ఇచ్చింది ఇట్లా గ్రీస్‌లో రాజకీయమైన ప్రతిష్టంభన ఏర్పడి పోయింది పరిస్థితి విషమంగా తియారయింది.

ఈ సంక్షోభం వలన ఒక విషయం తేలిపోయింది. ఏపాండ్రూనిబర్తరఫ్ చేసినా, లేక అయినే రాజీనామా ఇచ్చినా గ్రీస్ పార్లమెంటులో నేనొ. ప్రజలలో నేను అయిన బలం అధికంగా వుంది పార్లమెంటు ఇప్పటికే రెండు ప్రభుత్వాలను కూల్చి వేసింది. అంటే ఈ రెండుసార్లు ఏపాండ్రూ పట్ల విశ్వాసాన్ని ప్రకటించిందనే అర్థం. అందువల్ల గ్రీస్ రాజాకేమి, గ్రీస్ మితవాదుల కేమి దేశంలోను, పార్లమెంటులోను ఎవ్వరి బలం ఎంతటిదో తేలిపోయివున్నది అదీగాక ఇప్పుడు ఇంకో గ్రీకు రాజకీయవేత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యడానికి ముందుకు వస్తాడా అన్నది కూడా అనుమానమే.

అందువల్లనే ఇప్పుడు తిరిగి సంతి సలహామండలిని సమావేశపరుస్తున్నారు. అందులో ఇతరులతో పాటు మాజీ ప్రధానులందరికూ కూడా ప్రాతినిధ్యం వుంది. ఈ సలహా మండలిలోని ఉభయ పక్షాల మధ్య సయోధ్య కుదరని పక్షంలో గ్రీస్‌లో పరిస్థితి మరింత విషమించే గల ప్రమాదం వుంది. ఇప్పుడు గ్రీస్‌లో రాజు సర్వాధికారాన్ని స్వీకరిస్తారో లేక పార్లమెంటు ప్రాధాన్యాన్ని అంగీకరిస్తారో ఇదే సమస్య. ఈ సమస్య ఎటూ పరిష్కారం కాకుండా వుంది. గ్రీస్‌లో రాజ్యాంగ విహితమైన ధర్మం చెల్లుతుందో లేక అంతిర్యుద్ధం ప్రారంభమవుతుందో తెలియని పరిస్థితి ఒకటి ఇప్పుడు ఏర్పడిపోయింది.

—:o:—

ప్రణాళికలకు ప్రజా సహకారం అవసరం

మహబూబ్‌నగర్ సభలో డా. చెన్నారెడ్డి ఉద్బోధ

మహబూబ్‌నగర్, ఆగస్టు 29: గణనీయమైన ఫలితాలను సాధించడంద్వారా దేశ స్వరూపాన్ని మార్చివేయడమే పంచవర్ష ప్రణాళికల లక్ష్యమని, ప్రజలు సంపూర్ణంగా సహకరించినట్లయితే దేశం ఈ విస్తృతంలో పురోగమించ జాలదని రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ వక్కాణించారు.

మహబూబ్ నగర్ మంచినీటి సరఫరా అభివృద్ధి పథకానికి ప్రారంభోత్సవం చేసిన తర్వాత పురపాలక సంఘం వారు సమర్పించిన పౌర సన్మాన పత్రానికి సమాధానమిస్తూ డాక్టర్ చెన్నారెడ్డి పై విధంగా చెప్పారు.

జిల్లా ప్రధాన కేంద్రాలలో మంచినీటి కొరత వుండడం సిగ్గుచేటని, ఆయన అన్నారు. కొత్త పథకాలు తక్కువ వ్యయంతోను, మంచి ప్రతిఫలం లభించేవిగా వుండాలని ఆయన సూచించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి కూడా మంత్రి వెంట వున్నారు.

వాల్గొన ప్రణాళికలో పట్టణ ప్రాంతాల అభివృద్ధికి విరివిగా నిధులు కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం సేకరిస్తున్న ఋణం గురించి కూడా మంత్రి ప్రస్తావించారు.

పారిశ్రామికాభివృద్ధి భవిష్యత్తుకు కీలకమని మంత్రి పేర్కొంటూ, విద్యుచ్ఛక్తిని జిల్లా పరిషత్తులకు బదిలీ చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని తెల్పారు. కొత్త పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే ప్రైవేట్ పారిశ్రామిక వేత్తలకు అన్ని సౌకర్యాలు కలుగజేయగలమని డాక్టర్ చెన్నారెడ్డి హామీ ఇచ్చారు.

శ్రీ హయగ్రీవాచారి, శ్రీ కె.కె. రెడ్డి (జిల్లా పరిషత్తు అధ్యక్షుడు) గారలు ప్రసంగించారు. స్థానిక కళాశాలను కూడా మంత్రి సందర్శించారు.

బెలూచిస్థాన్‌లో 'విముక్తిపోరాటం'

బెలూచిస్థాన్‌లోని పటాన్‌లు గత ఎనిమిదేళ్లుగా అత్యాధునిక ఆయుధాలు కలిగిన పాకిస్థాన్ సాయుధ సైనికులతో విశేషమైన పోరాటాన్ని సాగిస్తున్నారు. సాహసోపేతులైన కొండజాతి వారిని అణచడానికి పాకిస్థాన్ శత విధాల ప్రయత్నించింది. పటాన్‌లపై దౌర్జన్య చర్యలు జరిపింది. నిర్దాక్షిణ్యంగా అనేక మందిని జైలుపాలు చేసింది. సైనిక చర్యలు తీసుకున్నది. విమానాల నుంచి బాంబులవర్షం కురిపించింది. అయినా స్వాతంత్ర్య ప్రియులైన పటాన్‌లు లొంగలేదు. పాకిస్థాన్ పరమనీతి ఫలితంగా, తమపై పాకిస్థాన్ పరిపాలకు స్వస్తి చెప్పితీరాలన్న సంకల్పం మరింత దృఢతరమైనది.

బెలూచీలను మాయోపాయంతో లొంగతీయడానికి పలువిధాలుగా ప్రయత్నించి "విభజించి పాలించే" విధానాన్ని సైతం పాకిస్థాన్ అమలు పరచింది. స్వాతంత్ర్యోద్యమ నాయకుడైన ఖాన్ ఆఫ్ కాలత్‌ను జైలు నుంచి విడుదల చేసి, పటాన్‌లను శత్రువర్గం నుంచి తిరిగి తోడడానికి తన పలుకుబడిని వినియోగించడానికి పాకిస్థాన్ ఆయన్ను పంపింది. పటాన్‌లలో అనైక్యతను పెంపొందించడానికి ప్రయత్నం చేసింది. బెలూచీలను "విధేయులు", "తిరుగుబాటుదార్లు" అని రెండు వర్గాల క్రింద విభజించి, తిరుగుబాటుదార్ల స్థావరాలపై బాంబులు వేసింది పాకిస్థాన్. పాకిస్థాన్ 1958 నుంచీ రెండు డివిజన్ల సైన్యాన్ని అక్కడ వుంచి, తరుచుగా శత్రువులను ప్రయోగిస్తున్నా, బెలూచిస్థాన్ స్వాతంత్ర్యోద్యమాన్ని అణచలేకపోయారు.

పాకిస్థాన్ అనుసరించిన ఎత్తుగడలన్నీ బ్రిటిష్ వలస పాలకులు అనుసరించినట్టే. బ్రిటిష్ వారి ముందడుగు విధానం, ఆఫ్‌ఘనిస్థాన్‌లోని అనంతర పరిణామాల ఫలితంగానే బ్రిటిష్ వారు బెలూచిస్థాన్‌లో అడుగు పెట్టగలిగారు. బెలూచిస్థాన్ కీలకస్థానాన్ని గుర్తించే, ఆఫ్‌గనిస్థాన్‌పై దండయాత్రలకు ఉపయోగిస్తుందనే దానిని దక్కించుకోడానికి బ్రిటిష్ వారు అనేక పన్నాగాలు ఎన్నారు. బ్రిటిష్‌వారి విభజించి పాలించే విధానానికి పటాన్‌లు ఎర్రవారి మోసానికి లొంగిపోయారు.

బెలూచీల ప్రతిఘటనోద్యమం

ఈ శతాబ్దం మొదట్లోనే, ప్రపంచంలో నవచైతన్యం కలిగింది. భారత ఉపఖండంలో పెల్లుబికిన జాతీయోద్యమం ప్రభావం బెలూచీస్థాన్ ప్రజలపైన కూడ ప్రసరించింది. కోల్పోయిన స్వాతంత్ర్యాన్ని తిరిగి తెచ్చుకోడానికి పటాన్‌లు తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించారు. భారతీయుల స్వాతంత్ర్య కాంక్షను అణిచివేయడం అసాధ్యమని బ్రిటిష్వారు గుర్తించిన వెంటనే, తమ భవిష్యత్తు ప్రయోజనాల రక్షణకు ఒక స్వతంత్ర లవణమను కున్నారు. కాలత్‌ను పెద్దస్వతంత్రమైన రాజ్యంగా గుర్తించి, అందుకు పరిణామగా బెలూచిస్థాన్‌లో బ్రిటిష్వర్గకు ప్రత్యేక సౌకర్యాలు

శ్రీ మత్ బూత్ అహమ్మద్

పెట్టించడానికి ఒప్పించి పుచ్చుకుర్చించాలని బ్రిటిష్‌వారు నిర్ణయించి ఆ విధంగా ఒక ప్రతిపాదన చేశారు. బ్రిటిష్‌వారి మాయోపాయాలన. బాగా ఎరిగిన బెలూచిస్థాన్ రాజు, ప్రజలూ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. బెలూచిస్థాన్‌లో బ్రిటిష్వర్గకు స్థానం వుండరాదని ఖానింతోటి పాటు, ఆసియాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు వ్యతిరేకంగా ఆయన్ని పావులుగా వుపయోగించుకోడానికి బెలూచీలు యిష్టపడలేదు.

1947 నాటి యదాతథపు ఒడంబడిక

కాలత్ బెలూచిస్థాన్ ప్రజల రాజకీయ కేంద్రం. ఖాన్ ఆఫ్ కాలత్ రాజ్యాధిపతి. బ్రిటిష్‌వారితో కాలత్ చేసుకున్న ఒప్పందాలున్నాయి. బ్రిటిష్ సార్వభౌమాధికారం క్రింద వేపాలను పోలిన ప్రత్యేక ప్రతిపత్తి దానికి ఉన్నది. 1876లో చేసుకున్న ఒప్పందం మూడింటిలో ఊరుది. ఈ ఒడంబడికను పురస్కరించుకుని, బ్రిటిష్‌వారు బెలూచిస్థాన్‌లో అడుగుపెట్టినప్పుడు కాలత్‌గా ఏర్పడిన ప్రాంతాల పరిపాలను ఖాన్ ఆఫ్ కాలత్‌కు బదిలీ చేశారు.

కాలత్ పాకిస్థాన్‌ల మధ్య స్నేహసంబంధాలకు పాందిగా 1947 ఆగస్టు 4న లార్డ్ మౌంట్‌బాటెన్ అధ్యక్షత క్రింద ఖాన్ ఆఫ్ కాలత్, జిన్నా సమావేశమైనారు. కాలత్ సర్వ స్వతంత్రమైన రాజ్యంగా గుర్తిస్తూ, రక్షణ వ్యవహారాలు, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు గురించి ఉభయదేశాల ప్రతినిధులు మరొకసారి సమావేశమవడానికి అవకాశం కల్పిస్తూ, అప్పుడు ఒక యదాతథపు ఒడంబడికను కుదుర్చుకున్నారు.

ఆతర్వాత, ఆ ఒడంబడికనూ, జిన్నా చేసిన వాగ్దానాలనూ త్రోసిపుచ్చి కాలత్ పాకిస్థాన్‌లో విలీనమైనదని పాకిస్థాన్ కోరింది. అల్మ గౌరవం, ధైర్య సాహసాలుగల బెలూచీలు ఇందుకు సుతరామూ అంగీకరించలేదు. కాలత్ ఉభయ శాసన సభలూ పాకిస్థాన్ ప్రతిపాదనను తిరస్కరించాయి.

ప్రతీకార చర్యగా, 1958 జూన్‌లో బ్రిటిష్ పాలకులు కాలత్‌కు పాలనాధికారం అప్పగించిన లాస్‌బేలా, ఖరాన్‌లను పాకిస్థాన్‌లో విలీనం కావడానికి పాకిస్థాన్ ఆంగీకరించింది. శతాబ్దాలుగా కాలత్‌పరిపాలనలోవున్నమెక్రాన్‌ను కూడ ప్రత్యేకరాజ్యంగా గుర్తించి, పాకిస్థాన్‌లో విలీనం చేసుకున్నది. కాలత్ ఒంటరిగా మనలేక, తప్పనిసరిగా పాకిస్థాన్‌లో విలీనమైనది.

అక్కడి వారిని కొట్లకొట్టడానికీ, అణిచివేయడానికి, పాకిస్థాన్‌కు యిప్పుడు మార్గం దొరికింది. బెలూచిస్థాన్‌ను అక్రమిత ప్రాంతంగా పరిగణించి, అక్కడి వ్యవసాయ, ఖనిజ సంపదలను దోచుకోడానికి పశ్చిమ పంజాబు నుంచి పెట్టుబడిదార్లు, పారిశ్రామికులూ అనేకమంది వచ్చారు. అన్ని సివిలియన్ ఉద్యోగాలూ, సైనికోద్యోగాలూ పంజాబీలకు దక్కాయి. బెలూచిస్థాన్‌కు ఇంచుమించుగా బానిసత్వం సిద్ధించింది.

తిరుగుబాటు

బెలూచీలు పాకిస్థాన్ ప్రభుత్వం యొక్క ప్రతి చర్యనూ గర్హించడం మొదలెట్టారు. తమలోవున్న వేదాభిప్రాయాలకు వ్యక్తీకరణ, తమ ప్రాథమిక హక్కులకోసం వారు పోరాటం ప్రారంభించారు. 1958 లో పెద్ద ఎత్తున తిరుగుబాటు జరిగింది. పాకిస్థాన్ ప్రభుత్వం దీనితో కడగదలాడిపోయింది. అయూబ్‌ఖాన్ అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి అవకాశం ఏర్పడింది. పాకిస్థాన్‌లో సైనికచట్టం అమలు జరిపారు. బెలూచిస్థాన్ ప్రజలపై దారుణమైన సైనిక చర్యలు తీసుకుని, ఖాన్‌ఆఫ్ కాలత్‌ను అరెస్టు చేశారు. క్వెట్టాలోని కురి విభాగ సైనిక కేంద్రంలో వేలాదిమంది బెలూచిస్థాన్ ప్రజలను దారుణ హింసలకు గురి చేశారు. అర్గుర్గు జాతీయవాదులను పురితీశారు. వందలమందిని హింసించారు.

ప్రజల అభీష్టాన్ని అణిచి వేయడానికి ఈ తీవ్ర చర్యలు తీసుకున్నారు. అంతమాత్రం చేత బెలూచిస్థాన్ ప్రజల స్వాతంత్ర్య జ్వాల అణిగిపోయిందనుకోవడం పొరపాటు. వారం దరూ ఐక్యతతో వున్నారు. వారు దారుణ హింసాకాండకు గురి అయినారు. ఇప్పటికీ అవుతున్నారు. ప్రపంచంలోని స్వాతంత్ర్య ప్రియదేశాలు నైతికంగా తమను బలపరచాలని బెలూచిస్థాన్ ప్రజలు కోరుతున్నారు.

'అవినీతి నిర్మూలన'

సంతానం కమిటీ సిఫార్సులు: 106 ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 29 అవినీతి నిర్మూలనకై సయితం చిన సంతానం సమర చేసిన 137 సిఫార్సులలోనూ 106 సిఫార్సులను కేంద్రం ఆమోదించింది

దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ పతేశీ లోక్‌సభకు సమర్పించిన ఒక నివేదికలో లూపిక్షయం తెలియజేశారు. మిగిలిన 31 సిఫార్సులలోనూ నాలుగింటిని ప్రభుత్వం తిరస్కరించింది; 27 పరిశీలనలో వున్నాయి.

గత 20 నెలలోను అవినీతినిర్మూలనకై తీసుకొన్న తీవ్ర చర్యల గురించి యీ నివేదికలో ప్రస్తావించారు. ప్రభుత్వరంగంలో పరిపాలనను పటిష్టం చేయటానికి చర్యలు తీసుకొన్నారు.

ప్రభుత్వ రంగంలో అవినీతి నిర్మూలనకు తీవ్ర కృషి జరుగగలదని 1963లో దేశ వ్యవహారాలమంత్రి చేసిన ప్రకటన గురించి యీ నివేదికలో ప్రస్తావించి, దీనికై తీసుకున్న చర్యలవలన యిప్పటికన్నదే ప్రభుత్వ రంగంలో కొంత ప్రభావం కనిపించిందని తెలియజేశారు.

1961లో అవినీతిని నిర్మూలించేందుకు కేంద్ర పరిశోధన శాఖ 1091 మందిపై కేసులు పెట్టింది. ఈ సంఖ్య 1962లో నాలుగుశాతం పెరిగింది. 1963లో యీ సంఖ్య మరికొంత, 1964లో విపరీతంగానూ పెరిగింది.

ప్రజలతో ఎక్కువగా సంబంధం కల రైల్వే, కస్టమ్స్, కేంద్ర పబ్లిక్ వర్క్స్, ఆదాయపుపన్ను, సెంట్రల్ ఎక్సైజు, దారుణ ఉపాధి శాఖలలో అవినీతి నిరోధనకు 1964 వ సంవత్సరంలో కేంద్ర పరిశోధన శాఖ ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నది. రైల్వేలో సరకుల రవాణా స్థలాలలోనూ, టికెట్లు అమ్మే హోట్లనూ, బెర్త్‌ల రిజర్వేషన్‌లలోనూ అవినీతికి అధికారులు పాల్పడి ప్రభుత్వ ఆదాయానికి నష్టం రాకుండా మూసేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకొన్నారు.

ఆయా శాఖలలో ఏయే ప్రదేశాలలో అవినీతి జరగటానికి అవకాశం వున్నదో చర్చించడానికీ, అవినీతిపరులను చెడికి పట్టుకొనడానికీ, వారిని శిక్షించడానికి, ప్రత్యేకంగా గెజిటెడ్ వుద్యోగులపై చర్యతీసుకొనడానికి అప్పుడప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.

మంత్రులకు వర్తించే నిబంధనావళిపై సంతానం సంఘం చేసిన సూచనలగురించి యీ నివేదికలో ప్రస్తావిస్తూ, కేంద్రప్రభుత్వం అప్పుడే యీ నిబంధనావళిని ఆమోదించిందనీ, యితువంటి నియమావళినే ఆమోదించమని రాష్ట్రప్రభుత్వాలను కోరటం జరిగిందని వివరించారు.

** దినఫలం **

మీనాన వ్యవహారాలకు: సెప్టెంబరు 1 బుధవారం— మధ్యాహ్నం గం. 11.46 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు. 2 గురువారం— మధ్యాహ్నం 12—22 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: సెప్టెంబరు 1 బుధవారం— మధ్యాహ్నం గం. 11.46 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు. (భరణీయోగం మంచిది). 2 గురువారం— మధ్యాహ్నం గం. 12.22 వరకు తిథి మంచిది. తరువాతమంచిది కాదు. నక్షత్రం మంచిది (ఆనందయోగం మంచిది).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.

1-9-1965 బుధవారం

శక సం 1887 బా భాద్రపద మాసం 10

మేషం

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కష్టమే అనుకూలత ఆశగనబడు నిలవదు. కాబట్టి వృత్తి వ్యాపారాల్లో సహాయమైన ఫలితంలో సంతృప్తి పొందడమంచిది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. అశ్విని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీరు వ్యయ ప్రయాసలకు గురి అయినా, లగిన ప్రతిఫలం లభించడం వలన యీ దినం సంతృప్తి కరంగానే ఉంటుంది. ఉద్యోగంలో ఎవరితోను వాదప్రతివాదాలకు దిగడం మంచిది కాదు. పుణ్య కార్యాలు చేస్తారు. మృగశిర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

మిథునం

అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో యిదివరకు ఏర్పడిన అపరోధాలు తొలగిపోతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో కృషి చేసేవారికి యోగవంతమైన సమయం పురస్కరిస్తూ నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో ఆదాయం కంటే అడ్డుపడే అధికంగా ఉంటుంది. వృత్తిలో కొత్త వారి పోటీని ఎదుర్కోవలసి వస్తుంది. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. బంధుమిత్రులను కల్పుకొంటారు. అశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

సింహం

భారీయత్నం చేసే వ్యాపారాల్లో కొత్త సమస్యలు తలయెత్తడం వలన ఆందోళన కలుగుతుంది. కుటుంబ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మఘా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

ఆదాయం మామూలుగానే ఉన్నా వ్యయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రావడం వలన అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో అధికారుల అభిప్రాయాలను పొందగలరు. శుభ కార్యాలు స్వయం పరంగా జరుగుతుంది. పూర్వా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

తుల

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో మీకు ముప్పుమందు లాభించగల వ్యవహారాల్లో అనుకూలతను సాధించగలరు కుటుంబ కార్యక్రమాల్లో కొంచెం శ్రమ కలుగుతుంది విశాఖానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం

వృశ్చికం

వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. పాంథిక కార్యక్రమాల్లో అనుకూలత వలన మీరు పుణ్య ఫలితాలను పొందగలరు. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. అశ్విని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

వృత్తి వ్యాపారాల్లో మీరు చేయవలసిన ముఖ్యమైన వ్యవహారాలు అంతా తీరం పూర్తి చేయడం మంచిది. వ్యాపారంలో నూతనవస్తు శాలకోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. బంధువర్గంలో గౌరవం బాగా ఉంటుంది. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

ఆదాయం మాట యెలాగ ఉన్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు మాత్రం బాగా ఉంటాయి. వృత్తి వ్యాపారాల్లో మీకు మీకు పెద్దవారు కూడా మీ సహకారాన్ని అపేక్షించవలసిన అవసరం ఏర్పడుతుంది ఆరోగ్యం బాగా ఉంటుంది ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

ఈ దినం మీరు చేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయి. నాటి వాటి ఫలితాన్ని మీరు ముప్పుమందు తప్పకుండా పొందగలరు. అర్థిక వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి. [illegible] నెరవేరుతాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు అంత అనుకూలంగా ఉండదు.

మీనం

భాగస్వాములతో కలసి చేసే [illegible] భేదాభిప్రాయాలు రావడం వలన [illegible] రాలు నిలిచిపోవడం రాజకీయ [illegible] ప్రతిపక్షాల సంబంధం, అరుగు [illegible] ఉండడం కోసం వ్యయం పెరుగుతుంది. పుష్యమి నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం అనుకూలంగా ఉంటుంది.

—మహేష్

లోహియా దరఖాస్తు

సుప్రీంకోర్టు నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 29: దేశరక్షణ నిబంధనల క్రింద తనను బీహారు రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం చెల్లదంటూ పార్లమెంటు సభ్యుడు డా. రామమనోహర లోహియా దాఖలు చేసిన హేబియస్ కార్పస్ దరఖాస్తుపై సుప్రీం కోర్టు తీర్పును వాయిదా వేసింది.

బీహారు ప్రభుత్వ న్యాయవాది వాదనలకు జవాబు చెబుతూ, ప్రజా భద్రతను కాపాడటం 'న్యాయ భద్రతలను కాపాడటం' అనేవి వేర్వేరు విషయాలని డా. లోహియా పేర్కొన్నారు.

ఈ రెండు విషయాలు వేరు వేరు. ఒకదాని కొకటి సంబంధం లేదు. ప్రజాభిప్రాయాన్ని సంఘటితం చేసే ఏ ఆందోళన అయినా 'శాంతి భద్రత పరి రక్షణ' అనే విషయం క్రిందకు వస్తుంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనటానికి క్రిమినల్ ప్రిసీజర్ కోడ్‌లోని ప్రకరణలను వినియోగించుకో వచ్చు. దేశ రక్షణ నిబంధనలను అమలు పరచ వలసిన అవసరం లేదని డా. లోహియా అన్నారు.

ప్రజా కోర్కెల సాధనకు ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా చేసే ప్రయత్నాలను దేశ రక్షణ నిబంధనల పేరుతో అణచి వేయటం సరికాదు. విదేశీ దురాక్రమణను సమర్థవంతంగా ఎదుర్కొనటమే దేశ రక్షణ నిబంధనలను అమలు పరచటంలో ప్రధానోద్దేశ్యమని డా. లోహియా పేర్కొన్నారు.

దేశ రక్షణ నిబంధనలలో 30వ నిబంధనావళి క్రింద తనను అరెస్టు చేయటానికి నిబంధనావళి క్రింద అవసరమైన షరతులను పాటించాలి. తమ విషయంలో కేవలం వున్న విషయాలను మాత్రమే వలువగా పేర్కొన్నారని ఆయన అన్నారు.

"దేశరక్షణకు ప్రమాదం తెచ్చి పెడుతున్నానని నాపై ఆరోపణ చేయటం నాకు విపరీతంగా ఆశ్చర్యం కలిగిస్తున్నది. కేంద్రంలో పున్నవారందరికంటే, బీహారురాష్ట్రంలోవున్న అందరికంటే నేను దేశ స్వాతంత్ర్యం కోసం విశేషంగా పోరాటం సలిపాను" అని డా. రామమనోహర లోహియా అన్నారు

"ప్రజాభద్రత", "న్యాయ భద్రత" అనే విషయాలకు సామ్యం ఉన్నదని బీహారు రాష్ట్ర న్యాయవాది తమ వాదనలో అన్నారు. డా. లోహియాను అరెస్టు చేసే సందర్భంలో "న్యాయభద్రత పరిరక్షణ" అనే పదాన్ని జిల్లా మెజిస్ట్రేటు వాడారు. ఈ పదం ప్రజా భద్రత అనే విస్తృత పదజాలంలో భాగం. అందుచేత ఈ విస్తృతపదజాలంలోని ఒకదాన్ని ఆధారంగా చేసుకొని డా. లోహియాను అరెస్టు చేయటం వలన ఆ ఉత్తర్వు చెల్లదనటం సమర్థనీయం కాదని ఆయన వాదించారు.

—:o:—

హైదరాబాదు, ఆగస్టు 30: ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సెప్టెంబరు 3 వ తేదీన హైదరాబాదు నుంచి నిమ్మనంలో ఢిల్లీ వెడతారు. సెప్టెంబరు 4 వ తేదీనుంచి 6 వ తేదీ వరకూ అక్కడ జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొంటారు. 7 వ తేదీన కేంద్ర మంత్రులతో సమావేశాలు జరిపి, 8 వ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

హాస్పటల్‌లో కూడా ఉక్కు కర్మాగారం

ప్రస్తుతానికి యంత్రపు కొలుమ్ముల విభాగం ఏర్పాటు; సంజీవరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31: విశాఖ పట్టణంలోనే అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని ప్రభుత్వం తుది నిర్ణయంచేసినా, నాలుగవ ప్రణాళికా కాలంలో హాస్పేట్‌లో యంత్రపు కొలుమ్ముల ఏర్పాటు జరుగుతుందని. కేంద్ర ఉక్కు గనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న యిక్కడి సూచించారు.

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణస్థలంపై నిర్ణయాన్ని, ప్రభుత్వం వచ్చేనెల మొదటి వారంలో ప్రకటించగలదని ఆయన చెప్పారు.

పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు.

ఆంగ్లో—అమెరికన్ నిపుణుల బృందం, అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి విశాఖపట్నం, హోస్పేటలను అనువైన స్థలాలుగా సూచించి విశాఖకు ప్రాముఖ్యత నిచ్చిందనీ, విశాఖలోనే 5 వ ఉక్కు కర్మాగారం నిర్మించబడినా, హోస్పేటలో మరొక ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించే విషయాన్ని కొట్టి పారవేయలేదని మంత్రి చెప్పారు.

ఇతే, వనరుల పరిమాణం పరిమితం కావటం చేత, 4 వ ప్రణాళిక కాలంలో హోస్పేటలో యంత్రపు క

ప్రణాళికలవల్ల ప్రజలకు లాభం కలుగలేదు

ముఖ్యమంత్రి ఖేదం : ఆంధ్రకు కేంద్రం చేస్తున్న అన్యాయంపై విమర్శ

(స్వకీయ విలేఖరి) తిరుపతి, ఆగస్టు 31

"పదూడు పంచవర్ష ప్రణాళికలు అమలు జరిపాము కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము అయినా, కోటానుకోట్ల సామాన్య ప్రజలకు ఏ ప్రయోజనమూ కలుగలేదు 15 ఏళ్ళ తరువాతి కూడా ప్రణాళికలు ప్రజా ప్రణాళికలు కాలేకపోయాయి ప్రజా బాహుళ్యం యొక్క సహకారాన్ని సమీకరించలేక పోవడమే కారణం" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి మొన్న సాయంకాలం ఆంధ్రప్రదేశ్ 4వ ప్రణాళిక, అంతరాష్ట్ర సహకారానికి సంబంధించిన సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తు చెప్పారు.

ఈ సదస్సును శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వారు, అంతర్జాతీయ అభివృద్ధి వ్యవహార సంఘం సమిష్టిగా ఏర్పాటు చేసిన సదస్సు ఇది

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు "ప్రణాళిక అన్నది జాతీయ దృక్పథానికి ఉండాలి దేశం మొత్తం ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు జరుపబడేదిగా ఉండాలి ప్రతి ఒక్క ప్రాంతాన్ని దాని స్థానిక సంపత్తిని, అభివృద్ధి ప్రాజెక్టుల భారం విభిన్న ప్రాంతాల లబ్ధి దృష్టిని సమస్త దృష్టిలో పెట్టుకోక పోతే ప్రణాళికలు, జాతీయ ప్రణాళికలుగాని, ప్రజా ప్రణాళికలుగాని కావు. వాటివల్ల అనుకున్న ఫలితాలు సమకూరవు నేను ఏ ఒక్క ప్రాంతానికి వ్యతిరేకిని కాను. పైచెప్పిన ఒక ప్రాంతం అభివృద్ధి అయినా దేశాభివృద్ధి సాధ్యం భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్ విషయంలో గత మూడు ప్రణాళికలలోనూ న్యాయం జరుగలేదు అభివృద్ధిలో న్యాయమైన వాటా పొందలేదు మన విన్నపాలను కేంద్ర ప్రభుత్వము ప్రణాళికా సంఘము పరిగణించలేదు. కొన్ని రాష్ట్రాలకు కోరిన వన్నీ లభిస్తుంది మరికొన్ని రాష్ట్రాలకు అడిగినవన్నీ తిరస్కృతా లవుతున్నాయి.

పరిశ్రమలను, ఆయా రాష్ట్రాల వలకు అడిగి పట్టి ఏర్పాటు చేస్తున్నారు. కాని పరిశ్రమలు ఎక్కడ పెడితే ఖర్చు కలిసి వస్తుందన్న విషయం ఆలోచించడం లేదు. ఆంధ్రకు మనకు కావల్సినంత నీరు, బొగ్గు, ఇనుము వాటితో ఉక్కు స్టీలు పెట్టడానికి అయినా మనం మన వ్యవసాయ పరిశ్రమలకు తగినంత విద్యుత్తు ఇవ్వగలం ? ఖనిజ తదితర సంపత్తి, అంగ బలం మనకు పుష్కలంగా ఉంది. అయినా వాటిని వినియోగించుకోలేక పోతున్నాం అని ముఖ్య మంత్రి అన్నారు.

కేంద్రం వైఖరివల్ల, ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ఎలా వెనుకబడి పోతున్నదీ చెప్పడానికి ముఖ్యమంత్రి అనేక ఉదాహరణలు చెప్పారు.

నాగార్జునసాగర్‌విషయం ప్రస్తావించి "ఇది రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు పెద్ద బరువుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం జాతీయంగా ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యాన్ని గుర్తించి దీన్ని చేపట్టాలని కోరడం లేదు. ఈ ప్రాజెక్టు పూర్తి అవడానికి 15 ఏళ్లు పడుతుంది. కేంద్రం చేపట్టితే రెండేళ్లలోనే పూర్తి చేయవచ్చు. అలా చేసినట్లయితే ఇప్పుడు కేంద్రప్రభుత్వం మనకిచ్చే 7½ లక్షల టన్నులు గాక 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అధికంగా లభిస్తాయి అన్నారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా. రామారావు అధ్యక్షత వహించారు. ఆయన స్వాగత వచనం చదివి ముఖ్యమంత్రికి సమర్పించారు.

పాకిస్తాన్ పాసిస్ట్ దండయాత్రను హెచ్చరించి వెలసిన రమ్మంటున్న దృశ్యం.



గుడిసెనుంచి వెలుపలికి వచ్చిన దుండగులకు సైనికులు బేడీలు తగిలించారు.

ఆహారోత్పత్తి స్తబ్ధతవల్ల క్షామం ఏర్పడే ప్రమాదం

ప్రపంచ జనాభా సమావేశంలో సేన్ హెచ్చరిక

బెల్‌గ్రేడ్, ఆగస్టు 31 :

వర్ధమాన దేశాల ఆహారోత్పత్తిలో ప్రస్తుతం ఉన్న స్తబ్ధత కొనసాగినట్లయితే, ప్రపంచంలోని అత్యధిక జనాభా గల ప్రాంతాలలో తీవ్రమైన క్షామపరిస్థితు లేర్పడగల అవకాశాలెంతయినా ఉన్నవని, సమితి ఆహార వ్యవసాయసంస్థ డైరెక్టర్ డాక్టర్ బి. ఆర్. సేన్ నిన్న యిక్కడి హెచ్చరించారు.

మూడవ, ప్రపంచ ఆహార సర్వేలో ప్రపంచ జనాభాలో 10, 15 శాతం ప్రజలకు ప్రస్తుతం ఆహారం తగినంతగా లభించటం లేదని, అందులో సగం మంది ఆకలితోనో సరైన పోషకాహారం లభించకనో బాధపడుతున్నారని లేలిందని, శ్రీ సేన్ వెల్లడించారు.

ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన ఏర్పాటైన ప్రపంచ జనాభా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సేన్ ఈ విషయాలు చెప్పారు. ఈ సమావేశానికి అరవై దేశాల నుంచి వెయ్యికి పైగా ప్రతినిధులు హాజరైనారు.

"ప్రతిచోటా జనాభా పెరుగుదలకూ ఆహారోత్పత్తికీ మధ్య గల సంబంధం ప్రస్తుతం ఉన్నట్లుగానే కొనసాగితే, ఈ శతాబ్దం ఆఖరుకు ఆకలికీ, పోషకాహారలేమికి గురయ్యే వారి సంఖ్య ఇప్పటికి రెట్టింపవుతుంది" అన్నారాయన.

జనాభా పెరుగుదల, త్వరిత గతిన జరుగుతున్న పట్టణీకరణ, ఆదాయాల పెరుగుదల వలన ఆహారానికే అత్యధికంగా ఖర్చయ్యే వర్ధమాన దేశాలలో తీవ్రమైన ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడటం కనవస్తున్నదని, భారత్ విషయం కూడా అంతేనని శ్రీ సేన్ చెప్పారు.

జనాభాకు, ఆహార సరఫరాకు మధ్య నున్న అస్థిరమైన సంబంధంలో తీవ్రమైన క్షీణత వచ్చే 10, 15 సంవత్సరాల్లో ఏర్పడకుండా ఉండాలంటే, ఆహారోత్పత్తి సంవత్సరానికి 4 శాతం వంతున పెరగాలని ఆహార వ్యవసాయ సంస్థ లెక్క కట్టిందని డాక్టర్ సేన్ అన్నారు.

సాంఘిక, సంస్థాయక కారణాలవల్ల ఆహారోత్పత్తి అభివృద్ధి దెబ్బతింటున్నదనీ, ఈ పరిస్థితిని మెరుగు పరచటానికి వ్యవసాయంలో అధికంగా పెట్టుబడి పెట్టాలనీ, ఈ పెట్టుబడిలో అధిక భాగం విదేశాల నుంచి రావలసి ఉన్నదనీ ఆయన చెప్పారు.

గత ఏడు సంవత్సరాలుగా ఆహారోత్పత్తి చెప్పుకోదగ్గంతగా పెరగలేదని శ్రీ సేన్ అన్నారు. ముఖ్యంగా దూరప్రాచ్య, లాటిన్ అమెరికా ప్రాంతాలలో తలసరి ఉత్పత్తి యుద్ధానికి ముందుకన్నా తక్కువగా ఉన్నదని, అందుచేత భవిష్యత్తు భయంకరంగా కనిపిస్తున్నదని ఆయన చెప్పారు.

రష్యా, జపాన్ వంటి దేశాలలో కూడా ఆహారోత్పత్తి రెట్టింపు కావటానికి 40 సంవత్సరాలైన పట్టిందని, రానున్న దశాబ్దాలలో ఆహార ప్రతిష్ఠంభన ఏర్పడకుండా ఉండాలంటే వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు పటిష్ఠమైన ప్రయత్నాలు జరపటంతో పాటు, వర్ధమాన దేశాలలో జనాభా స్థిరీకరణ ప్రయత్నాలు కూడా సాంఘిక విధానంగా, త్వరితంగా జరగాలని డాక్టర్ సేన్ అన్నారు.

జనాభా స్థిరీకరణ ప్రయత్నాలకు, అంతర్జాతీయంగా, శాస్త్రీయ సమాచారం అందించటమే కాక, అవసరమైన పరికరాలు, శిక్షిత సిబ్బంది, ఆర్థిక సహాయాలు కూడా అందివ్వాలని ఆయన చెప్పారు.

"రానున్న రెండు మూడు దశాబ్దాలు మానవ చరిత్రలో అత్యంత కిష్టమైన సంవత్సరాలు. ఈ కాలంలో మానవాళి తమ మనుగడకోసం, రక్షణకోసం దూర ప్రాంతానికి తరలించినట్లు విశ్వసించబడుతున్నది.

ఈ కేంద్రంలోనుంచి మొన్న ప్రసారమైన వార్తలకు గుండ్ర ర్వని మూలంగా అంతరాయం కలిగినట్లు ఇక్కడ కొంతమంది శ్రోతలు పెరుగుదల నెదుర్కొనవలసిన వారికి, పూర్తి దర్శకంగా వినియోగ పడతాయి.

డెల్టా రైతుల సదస్సు

—ఒక సమీక్ష

విజయవాడ, ఆగస్టు 30 : గత రెండు రోజులుగ ఇక్కడ జరిగిన డెల్టా రైతు సదస్సు సందర్భంలో అధ్యక్షత వహించిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఆంధ్రమంత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఏర్పాటు సంవత్సరం జూన్‌నాటికివరకాలంలోనీరుపన్నులు వేయకపోవటం అనే సమస్య ఉత్పన్నంకాదు అన్నారు. ఈ సంవత్సరం అసాధారణ పరిస్థితులు నిర్వర్తిస్తాయన్నారు. వర్షాలు తక్కువ. పంటలలో అనేక కురువకపోవటం, నాగార్జునసాగర్ నీరు వున్నలుద్వారా రావాల్సి రావటంలో జరిగిన ఆలస్యం అన్ని కలసి నాట్లు ఇంత ఆలస్యం కావటానికి కారణమయిందన్నారు. ఏర్పాటు సంవత్సరం నాగార్జునసాగర్‌లో నీరు పుష్కలంగా ఉంటుందని, అవసరమైతే జూన్ 1వ తేదీకి కొంచెం ముందుగాకూడ కాలవలలో నీరు వదిలే సదుపాయం ఏర్పాటు చేయవచ్చు అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయితే ఆ నీరుకూడా లభ్యమై రైతులకు ఎప్పుడు రక్షణ కల్పిస్తుంది అన్నారు. అందువల్ల శ్రీశైలం ప్రాజెక్టు తొందరచేయటం కూడ అవసరమన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసులో రైతు విభాగం ఏర్పాటుచేసి రైతులను సంఘటితపరచి రైతు సమస్యలకు ప్రభుత్వ దృష్టిలో అత్యధిక ప్రాముఖ్యత కల్పించటంలోనూ వాణ్యీ పరిశ్రమల చేంబర్స్ స్థాయిలో రైతు సంఘాలను నిర్వహించాలనే ఉద్దేశంతో కిసాన్ కాంగ్రెసు సమావేశార్థ శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి తమ ప్రకటనలో కిసాన్ కాంగ్రెసులో ఒక భాగమేకాని అది ఒక ప్రత్యేక సంస్థకాదు అన్నారు. దానికి ప్రత్యేక సభ్యత్వంకూడ లేదన్నారు. కాంగ్రెసు క్రమశిక్షణ లోజిజీ వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.

సరి అయిన ప్రచారం లేకనో ఏమో రైతులు చాలా తక్కువగా వచ్చారు. రైతు నాయకులు ముఖ్యంగా శాసనసభ్యులు, జిల్లా పరిషత్, పంచాయితీసమితులలోని ప్రముఖులుమాత్రంవచ్చారు. సదస్సు ప్రారంభకులు శ్రీ కందుల వోబులరెడ్డిగారు చెప్పినట్లు రైతుమిత్రుల్లు హాలంతా క్రిక్కిరిసి పోతుందని ఆశించబడింది. డెల్టా రైతుల సమస్యల పరిష్కారానికి పూనుకోవలసింది రాయలసీమ నాయకులా అనికూడా కొంత మంది లోలోపల ప్రశ్నించుకున్నారు. అందులో ఈ ప్రదేశం తిమ్మారెడ్డి, వోబులరెడ్డి, బాలిరెడ్డి ఈ విషయంలో ముందుండవేయటంతో రాజకీయ ఎత్తు ఏ మైనా ఉందా అనే సందేహంకూడ కొందరికి కలగక పోలేదు. శ్రీ వోబులరెడ్డి చెప్పినట్లుగా గతంలో శ్రీ రంగాకు అతి ముఖ్యులైన శ్రీయుతులు తిమ్మారెడ్డి, వోబుల రెడ్డి మరల ఈనాడు కలసి రంగంమీదికి రావటం అనేక ఊహాగానాలకుకూడా దారితీసే పరిస్థితి.

ఈ చర్చల క్షుణ్ణంగా చూస్తే రైతులలో పరస్పర భిన్నమైన శ్రేయస్సు కలవారు ఉన్నట్లు వీరి శ్రేయస్సు ఒకరిదానికి మరొకరిది సంఘర్షణ జరుగుతున్నట్లు స్పష్టమౌతోంది. ఉదాహరణకు కాలవ మొదట్లో ఉన్న రైతులు ఉన్న కానిని నీరు ఘుండుగా పారుకొని నాట్లు కార్యక్రమం పూర్తిగా చేసుకుందాం అని అడుర్దా. కాలవ చివరి భాగంలో ఉన్నవారు నీరు ప్రవహించక సకాలంలో నీరు లభించక నాట్లకు నీరు లేదనే ఆందోళనచేయటం కనపడుతూనే ఉంది. అంతేకాదు పైదరాబాద్ సూపరింటెండింగు ఇంజనీయరు చెప్పినట్లు కొమంబారు కాలువ ఎడమ భాగములో ఆయకట్టు పొలం, కుడివైపు అంతా 'లిఫ్ట్ ఇరిగేషన్' చేసుకుంటున్నారు. వీరిరువురికి సంఘర్షణ. అయితే డిపార్టుమెంటు రూల్సు ఆయకట్టుదారులకే ప్రాముఖ్యం ఇస్తున్నది. వారి అవసరాలకు భంగం లేకుండానే లిఫ్ట్ ఇరిగేషన్ జరగాలి అనేది సమంజసంగా అందరికి లోచింది. కాలవకట్టకు గండ్లు కొట్టి నీరు తరలించుకుంటున్నారని వారే ఒప్పుకుంటున్నారు. అయితే ఇదివరలో అలా గండికొట్టిన బుద్ధిమంతులు తమ అవసరము తీరిపోయిన తరువాత ఆ గండిని పూడ్చేవారని, ఇప్పటి రైతులలో నీతినిజాయితీ క్షీణిస్తున్న కారణంగా ఆ గండ్లు అ ట్లాగే ఉండిపోతున్నాయని వారే ప్రకటించుకున్నారు.

ఆసలు ఈ సదస్సు ఏర్పాటుకు ప్రధాన కారణం డెల్టా పరిధిలో ఈ సంవత్సరం ఆగస్టు ఆఖరిదాకా పట్టటంలా కనిపించింది. అందువల్ల సదస్సులో మొట్ట మొదటిసారిగా ముందుకు వచ్చిన సమస్యకూడా అదే. సదస్సు లాంఛనంగా ప్రారంభం కాకముందు సూపరింటెండింగు ఇంజనీయరు శ్రీ సుబ్బారావుకు దగ్గరపెట్టుకుని శ్రీ తిమ్మారెడ్డి వివిధ విషయాలు అడిగి సమాచారం తెలుసుకున్నారు. ఆ సమయంలో అప్పటికి అక్కడ ఉన్న ప్రముఖులు కొన్ని సూచనలు చేయటం కూడా జరిగింది. స్లూయిస్ వేయల్సు చేయాలని కొందరు, కాలువలు లోతు చేయాలని కొందరు, వెడల్పుచేయాలని కట్టెం ఎత్తు పెంచాలని, పూడిక తీయించాలని, పట్టణంపొడుగునా ఒక డైవర్షన్ కాలువ తీసి పట్టణ పరిహద్దులు దాటింతరువాత మరల మెయిన్ కాలవలో కలపటంలాంటి అనేక సూచనలు సాంకేతిక వివరాల దృష్ట్యా ఆచరణీయం కాదని తేలిపోయింది. కాలువలు వెడల్పు తీయటంకాని, లోతు తీయటముకాని, కట్టలు ఎత్తుచేయటంకాని ఇటువంటి క్లిష్ట సంవత్సరంలో కొంత ప్రయోజనం కల్పించినా మామూలు సంవత్సరాలలో ఈ ప్రయోజనాన్ని మించిన పని కలిగిస్తుంది అని స్పష్టం చేయబడింది. అయితే లోపం కొంత భాగం లోతు తీయువచ్చని అంగీకరించారు. పూడిక తీసి విషయంలో 4 అడుగుల పూడిక అంతా తీసివేస్తే ఆ పట్టి ఎక్కడపోయటం అనే సమస్యకు దారితీసింది. ఆ తీసిన పట్టి విజయవాడ పట్టణం చుట్టూ ఎక్కడ పనికి వస్తుందా అని ఆలోచించి ఆ పట్టి

సరిహద్దులలో పరిస్థితి ప్రస్తావన

అదనపు వనరుల సమీకరణ

అనుబంధ బడ్జెట్ ప్రతిపాదనకు రుణం: లోక్‌సభలో టి. టి. కె ప్రకటన: ద్రవ్యోల్బణస్థితి నివారణకు కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 31 :

ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న లోక్‌సభలో మాట్లాడుతూ మున్ముందు కూడా తాను ఆర్థిక మంత్రిగా వున్నట్లయితే, కంపెనీల రంగంపై పన్నుల వ్యవస్థను సులభగ్రాహ్యం చేయగలనని చెప్పారు.

అనుబంధ బడ్జెట్ అమలు లోనికి రావడానికి అవకాశమిచ్చే ఫైనాన్స్ బిల్లును, టి. టి. కె. సభవారి పరిశీలనకు ప్రతిపాదిస్తూ, ద్రవ్యోల్బణంతో కూడిన ఆర్థిక పరిస్థితిని నివారించాలంటే ఈ ఏడాది అదనపు ఆదాయం అవసరమని, అందు చేతనే అనుబంధ బడ్జెట్‌ను సమర్పించడం జరిగినదని తెలిపారు.

శ్రీ కృష్ణమాచారి అనుబంధ బడ్జెట్‌ను ఆగస్టు 19వ తేదీన లోక్ సభలో ప్రతిపాదించారు. గత ఫిబ్రవరిలో సమర్పించిన బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయంపై పన్నుల వ్యవస్థను క్లుప్తీకరించడం జరిగినదని, అనుబంధ బడ్జెట్‌లో దిగుమతి సుంకాన్ని హేతుబద్ధం చేశామని ఆయన చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మిగిలిన కాలంలో నూరు కోట్ల రూపాయల రాబడిని తేగల అనుబంధ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి గట్టిగా సమర్థిస్తూ, ఇలా అన్నారు: "ప్రణాళికకు అవసరమైన వనరులను మనం సమకూర్చ వలసి ఉంది. మనపై దురాక్రమణ జరగడం వల్ల మన ఆర్థిక పురోగతి కుంటు పడగలదని కొన్ని వర్గాలవారు పెట్టుకొన్న ఆశలు ఏ మాత్రం ఫలించబోవని రుజువు చేయాలి. ద్రవ్యోల్బణ పూరితమైన ఆర్థిక వ్యవస్థను నివారించడానికి అదనపు రాబడి ఎంతో అవసరం. అంతేకాదు, అనుబంధ బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత కొంది రోజులలోను సరిహద్దులలో మన భద్రతవిషయంలో జరిగిన పరిణామాల వల్ల, ఎలాంటిజాప్యం లేకుండా అదనపు వనరులను సమీకరించుకోవలసిన అవసరం మరింతగా ఏర్పడింది

"దిగుమతుల స్థానే దేశంలో ఉన్న వస్తువులను వాడుకోవడానికి ఎగుమతులను ప్రోత్సాహించడానికి తీవ్రంగా కృషి జరిపేందుకు మనం ఒక పథకాన్ని రూపొందించుకోవలసి ఉంది.

"దిగుమతుల స్థానే దేశంలో ఉన్న వనరులను వినియోగించుకోవడం మంచిదే. ఇందులో తప్పేమీ లేదు. ఎగుమతులను ప్రోత్సహించడం, మిత్ర రాజ్యాల నుంచి సహాయం లభించడం, అధికంగా దిగుమతులకు దారి తీయగలదనే నేను ఆశిస్తున్నాను. దేశంలోని వనరులను పూర్తిగా వినియోగించుకోవడానికి, దిగుమతులను మనకు అత్యంత ప్రయోజనదాయకంగా ఉపయోగించుకోవడానికి తీవ్ర కృషి జరగాలని నేను అభిప్రాయ పడుతున్నాను నేను చేసిన ప్రతిపాదనలను ఈ కింకాల దృష్ట్యా ఈ సభవారు పరిశీలించవలసి ఉంది."

గుప్త ధనం ప్రకటనకు కొత్త పథకం ఎవరాలు

గుప్త ధనాన్ని వెల్లడించడానికి సంబంధించిన కొత్త పథకాన్ని గురించి శ్రీ కృష్ణమాచారి వివరించారు. ఈ పథకం ఇప్పటి నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేవరకు అమలులో ఉంటుంది. "మూడు నెలలు మాత్రమే అమలులో ఉన్న ఇది వరకటి పథకానికీ, ఈ కొత్త పథకానికి చాలా తేడా ఉంది. గుప్త ఆదాయం విషయంలో ఇదివరకు వెల్లడించబడిన సొమ్మును మినహాయించి, తర్వాత వెల్లడి చేయబడిన సొమ్మును ఒకే మొత్తంగా లెక్కించాము. అదివ్యక్తిగత ఆదాయం క్రిందకు వస్తుందో లేక, కంపెనీల ఆదాయం క్రిందకు వస్తుందో చూసి 1965 ఆర్థిక చట్టంలోని ఆయా పద్ధతులకు గల రేట్లు ప్రకారం పన్నును విధించడం జరుగుతుంది.

సర్‌ఛార్జి విధించడం కోసం అలాంటి ఆదాయాన్ని అర్జిత ఆదాయంగా పరిగణించడం జరుగుతుంది.

"గుప్త ఆదాయంపై పన్నును నాలుగు సంవత్సరాలకు మించని కాలం లోపల వాయిదాల పద్ధతిపై చెల్లించడానికి వీలు వుంది. అయితే ఎన్నులో నూటికి పది వంతులను, పన్ను విధింపబడిన 35 రోజుల లోపలే చెల్లించి వేయాలి. అంతేకాకుండా మిగిలిన మొత్తానికి హామీ యివ్వాలి. అలా జరిగిన పక్షంలోనే వాయిదాపై పన్ను చెల్లింపుకు అనుమతి అభిస్తుంది. బకాయి పడిన పన్ను మొత్తంపై సాలుకు ఆరు శాతం వడ్డీ కూడా ఉంటుంది." అని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

దిగుమతి సుంకం

యంత్రాలపై దిగుమతి సుంకాన్ని హెచ్చించడంలో గల కౌచిత్యాన్ని గురించి శ్రీ కృష్ణమాచారి మాట్లాడుతూ, ఇదివరలో దిగుమతి చేసికొనే యంత్ర పరికరాలపై తక్కువ సుంకం ఉండేదని, ఇప్పుడు యంత్రాల ధరలలో సామాన్యంగా పెరుగుదల సంభవించడంతో దిగుమతుల విషయంలో కొంత విరుద్ధాహం కలుగుతుందని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడం కోసం, పరిపాలనా సంబంధమైన జాప్యాన్ని నివారించడానికి, కర్మాగారాలకు కావలసిన యంత్రాలను గురించి వ్యక్తిగతంగా అంచనా వేయడం వల్ల కలిగే ఇబ్బందులను తొలగించడానికి అనుబంధ బడ్జెట్‌లో కొత్త సుంకం పద్ధతిని ప్రవేశ పెట్టినట్లు ఆయన తెలిపారు.

గోశీయ పరిశ్రమలకు కావలసిన రక్షణను దిగుమతి సుంకాల వ్యవస్థ కల్పించ గలదని, దాని ప్రాతిపదికగా ఏయే వస్తువులను దిగుమతి చేసుకోవాలో, వేటిని దేశంలోనే తయారు చేయవచ్చునో నిర్ణయించుకొన స్వేచ్ఛను పరిశ్రమలకు ఇతోధికంగా యివ్వడం తన అభిమతమని ఆయన అన్నారు.

నిర్ణీత రంగాలలో కొత్త పరిశ్రమల స్థాపనకు లేదా ఉన్నవాటి విస్తరణకు అవసరమైన పూర్తి యంత్ర పరికరాలనే కాకుండా విడి భాగాలను ముడి వస్తువులను దిగుమతి చేసుకొనడానికి కూడా దిగుమతి సుంకాల వ్యవస్థలోని కొత్త అంశం వల్ల అవకాశం వున్నదని ఆయన చెప్పారు.

బొగ్గు, లిగ్నయిట్‌లను ప్రాముఖ్యం గల పరిశ్రమల జాబితాలో చేర్చామని, దీనివల్ల బొగ్గు గనుల యంత్రాలకు, కూడా ప్రాముఖ్యం గల ఇతర పరిశ్రమలలోని యంత్రాలతో సమానంగా 1970 మార్చి 31వ తేదీ వరకు అభివృద్ధిముదర లభిస్తుందని ఆయన వెల్లడించారు.

నాల్గవ ప్రణాళికాకాలంలో కొత్త పరిశ్రమల స్థాపనను, పాత వాటిని ఉత్పత్తి స్థోమతి పెంపుదలను ప్రోత్సహించడం కోసం 1966 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 1971 మార్చి 31వ తేదీలోపల ఉత్పత్తిని ప్రారంభించే పరిశ్రమలకు పన్ను మినహాయింపు సౌకర్యం లభిస్తుందని ఆయన చెప్పారు.

వ్యవసాయానికి ప్రభుత్వం హెచ్చు ప్రాముఖ్యాన్ని యిచ్చినదన్న విషయం కొత్త పన్నుల వ్యవస్థలో ద్యోతక మవుతున్నదని ఆయన అన్నారు.

ఇదివరకు వది శాతం సుంకం విధించబడిన పల్ఖార్ ఇప్పుడు పన్ను మినహాయింపు సౌకర్యాన్ని పొందినదని, వ్యవసాయ పరికరాలపై రేట్లు ఇదివరకు 35 శాతం ఉండగా ఇప్పుడు 15 శాతం మాత్రమే ఉంటుందని అంతేకాకుండా కొన్ని రకాల డీసెల్ యంత్రాలపై ఎక్సయిజు సుంకాన్ని మినహాయించాలని సంకల్పించామని ఆయన వివరించారు.

దిగుమతుల విషయంలో వీలయినంత వరకు దేశంలో ఉన్న వనరులను వినియోగించుకొనాలన్న పద్ధతి ఉక్కుకు కూడా వర్తింప చేయడం మన ఆర్థికాభివృద్ధికి అవసరమని ఆయన అన్నారు.

ఎక్సయిజు సుంకాలను గురించి ప్రస్తావిస్తూ పెట్రోలియం ఉత్పత్తుల నుంచి ఎక్కువ ఆదాయం లభిస్తుందని ఆయన చెప్పారు.

'లైట్ డీసెల్ ఆయిల్' పైన సుంకాన్ని తగ్గించడంద్వారా వ్యవసాయదారులకు తోడ్పడుతున్నామని ఫర్నేస్ ఆయిల్ పైన సుంకాన్ని పెంచి, తక్కువ రకం బొగ్గు వినియోగాన్ని హెచ్చిస్తున్నామని ఆయన అన్నారు. తక్కువ రకం కిరసనాయిలుపై సుంకాన్ని పెంచలేదని ఆయన చెప్పారు.

—:o:—

యు. పి. కాంగ్రెసు శాసన సభ్యుల రాజీనామా

ఢిల్లీలో తిపాఠీతో కామరాజ్ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 31—ఇటీవల ఉత్తర ప్రదేశ్ శాసనసభలో అసంతృప్తివర్గపుకాంగ్రెసు సభ్యులు సభాపతి చర్యకు నిరసనగా సభనుండి బయటకు వెళ్ళిపోవటం, తదువరి తదుపరి తమ శాసనసభ్యత్వాలకు రాజీనామాలయివ్వాలని వారు నిర్ణయించుకొనటంవలన ఉత్పన్నమైన క్లిష్ట పరిస్థితి గురించి నే డిక్కడ అత్యున్నత వర్గాలలో చర్చలు జరిగాయి.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును, ప్రధానిని కలుసుకొని వారికి పరిస్థితిని నివేదించారు. 104 మంది కాంగ్రెసు శాసన సభ్యులు అందచేసిన రాజీనామా పత్రాలను గూడ ఆయన శ్రీ కామరాజుకు అందచేశారు.

అటు తర్వాత పత్రికావిలేఖరులతో శ్రీ కామరాజు ప్రసంగిస్తూ ప్రధానితో సంప్రదించిన పిమ్మట ఈ విషయంలో తామొక నిర్ణయం చేయగలమని శ్రీ కామరాజు తెలియజేశారు.

"ధరల పెరుగుదలకు మరింత దోహదకారి"

అనుబంధ బడ్జెట్ పై లోక్‌సభలో రంగా, హోమీదాజీల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 :

ఫైనాన్స్ బిల్లుపై నిన్న లోక్ సభలో చర్చ జరిగినప్పుడు ప్రతిపక్షాలవారు అనుబంధ బడ్జెట్ ను నిశితంగా విమర్శించారు. స్వతంత్రపార్టీ, మితవాద కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు, ఈ బడ్జెట్ వల్ల ధరలు మరింతగా పెరగగలవన్న భయాన్ని వ్యక్తం చేశారు.

స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా మాట్లాడుతూ, సుంకాల పెంపుదల, వినియోగదారునిపై గట్టి దెబ్బ తీయగలదని, స్వల్ప కాలంలోనే ధరలు నూటికి 10 వంతు అనుంచి 15 వంతులవరకు పెరగగలవని అన్నారు.

ధరల స్థాయిలో పెరుగుదలవల్ల చేయగలిగిందేమిలేదని మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీదాజీ పేర్కొన్నారు.

ఫైనాన్స్ బిల్లుపై నిన్న లోక్‌సభలో జరిగిన చర్చలో మొట్టమొదటగా పాల్గొన్న శ్రీ రంగా, శ్రీ హోమీదాజీలు పరుషమైన పదాలను ఉపయోగించారు. ఆర్థిక మంత్రి దేశాన్ని దివాళా పరిస్థితికి తీసుకుని వస్తున్నారని వారు ఆరోపించారు.

అనుబంధ బడ్జెట్ "విషపూరితమైన మాత్ర"గా శ్రీ రంగా పేర్కొన్నారు. నిన్నటి చర్చలలో కాంగ్రెస్ పక్షాన 50 మందికి లోపు మాత్రమే సభ్యులు పాల్గొన్నందువల్ల కాంగ్రెస్ పార్టీయే పై అంశాన్ని గుర్తించినట్లయిదని ఆయన అన్నారు.

అనుబంధ బడ్జెట్‌ను ప్రతిపాదించడానికి వెకగల రాజకీయ ఉద్దేశాలనూ, మంచి చెడ్డలతో నిమిత్తంలేని ధోరణిని తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని ఆయన అన్నప్పుడు శ్రీ మసానీ "బావుంది ! బావుంది" అని కేకలు వేశారు.

బడ్జెటు ప్రతిపాదనను ఆర్థిక మంత్రి చూపించిన కారణాలను శ్రీ రంగా వ్యతిరేకిస్తూ అనుబంధ బడ్జెట్‌ను ప్రతిపాదించవలసిన అవసరమేలేదని చెప్పారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖలో రాజనీతిజ్ఞత పూర్తిగా లోపించినదని, అందుచేతనే కేంద్ర మంత్రిత్వ శాఖలలో దుబారా ఖర్చు విపరీతంగా జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఈ దుబారాను అరికట్టినట్లయితే సాలుకు కేంద్ర స్థాయిలో 200 కోట్ల రూపాయలను, రాష్ట్రాల స్థాయిలో మూరుకోట్ల రూపాయలను ఆదా చేయవచ్చునని, అయితే దేశంలో దీనివల్ల 1500 కోట్ల మిగలగలవని ఆయన తెలిపారు.

మంచి చెడులు ఆలోచించకుండా పరోక్షపు పన్నులను పెంచడంలో ఇప్పటి ఆర్థిక మంత్రి గతంలోని వారి కంటే 'ఒక అడుగు ఎక్కువే చదివారని" ఎగుమతి సుంకాలను సులభ గ్రాహ్యం, హేతుబద్ధం చేయడంతో సుంకాలు పెరిగాయని ఆయన అన్నారు.

వనరుల పరిస్థితి దుర్భరంగా వున్న కొన్ని రాష్ట్రాలకు సొమ్ము సమకూర్చడానికి కూడా కొత్త ప్రతిపాదనలు చేసినట్లు ఆర్థిక మంత్రి చెప్పారని, ఇది పూర్తిగా అభ్యంతరకరమని, ఫెడరల్ ఆర్థిక వ్యవస్థ సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని, దీనివల్ల ముఖ్యమైన రాజ్యాంగ సమస్య ఉత్పన్నం కాగలదని శ్రీ రంగా పేర్కొన్నారు.

నాల్గవ ప్రణాళిక పెట్టుబడి, వనరులు తులనాత్మకంగా వుండడానికి, ప్రణాళికా వ్యయాన్ని తగ్గించడం లేదా ప్రణాళికా ఎరిమితిని హెచ్చించడం ఒక్కటే మార్గమని ఆయన సూచించారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల సమర్థవంతంగా పనిచేస్తున్నయో లేదో చూడకుండా, వాటిపై మరింత పెట్టుబడిని పెట్టవలదని ఆయన హెచ్చరించారు.

గుప్త ఆదాయాలకోసం సోదా విషయంలో ఆర్థిక మంత్రిత్వ శాఖకుగల అధికారాల వినియోగాన్ని పరిశీలించాలని ఆయన సూచించారు. మంత్రిత్వ శాఖ అధికారాలను వినియోగించడంలో వ్యక్తిగత ద్వేషాలేమైనా వున్నాయేమో తమకు తెలియదని ఆయన అన్నారు.

ఆర్థిక మంత్రిని తొలగించి వేయాలని ఆయన ప్రధాన మంత్రిని కోరారు.

శ్రీ హోమీదాజీ ప్రసంగిస్తూ, ఆర్థిక మంత్రి ఎనిమిది నూపాలలో మూడవసారి బడ్జెట్‌ను ప్రతిపాదించారని, దీనిని బట్టి చూస్తే, ఆర్థిక వ్యవహారాలలో అస్తవ్యస్తమైన ఆలోచనా ధోరణి వున్నదన్న విషయం రుజువు అవుతున్నదని చెప్పారు.

ఆర్థిక మంత్రి ఏ లోపాలనయితే నివారించదలచారో, అవి ఈ బడ్జెట్‌వల్ల మరింతగా పెరగగలవని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలను నిరోధించడానికి ఆర్థిక మంత్రి ఒక్క చర్యను కూడా తీసుకోలేదని కాగా ఆయన ప్రతిపాదించిన బడ్జెట్ ధరల పెరుగుదలకు దోహదకారి కాగలదని శ్రీ దాజీ విమర్శించారు.

ఢిల్లీలోనే సామాన్య మధ్య తరగతి కుటుంబం దబ్బా కిరసనాయిలుకు అదనంగా 1.56 రూపాయలను చెల్లించవలసి వస్తుందని ఆయన అన్నారు.



శ్రీనగర్‌లో ఎప్పటిలాగ ప్రశాంత పరిస్థితి. కాశ్మీరీ స్త్రీలు, బడి పిల్లలు నిర్భయంగా దైనందిన కార్యక్రమం జరుపుకుంటుండడం చూడవచ్చు

తృతీయ ప్రణాళికలో

110 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

లక్ష్యం నెరవేరడంలో కేంద్రం ఆశాభావం

న్యూఢిల్లీ ఆగస్టు 29 :

ఈ ఏడాది జులై మాసాంతానికి 91 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పాదన సదుపాయాలను ఏర్పాటు చేయగలిగినందువల్ల తృతీయ ప్రణాళిక తాలూకు సవరింపబడిన విద్యుదుత్పాదన లక్ష్యం నెరవేరగలదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ నిశ్చయించింది.

మూడవ ప్రణాళిక తాలూకు సవరింపబడిన విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యం 110 లక్షల కిలోవాట్లు. అసలు మొదట 127 లక్షల కిలోవాట్లుగా ఈ లక్ష్యాన్ని నిర్ణయించారు. కాని పారిశ్రామిక రంగం అవసరాలు కొంత తగ్గడంతో లక్ష్యాన్ని సవరించడం జరిగింది.

నాల్గవ ప్రణాళికా కాలంలో కూడా అమలు జరిగే మూడవ ప్రణాళిక తాలూకు పథకాలవల్ల, ముందుగా ఈ ప్రణాళికా కాలంలోనే చర్య తీసుకొనడంకోసం ఆమోదించబడిన నాల్గవ ప్రణాళిక తాలూకు పథకాల వల్ల విద్యుత్పాదన శక్తి 200 లక్షల కిలోవాట్లకు పెరుగుతుంది.

నాల్గవ ప్రణాళిక విద్యుదుత్పాదన లక్ష్యం 200—240 లక్షల కిలోవాట్ల మధ్య వుండవచ్చును.

ఈ ఏడాదిలో 320 కోట్ల కిలోవాట్ గంటలమేరకు విద్యుదుత్పాదన జరగవచ్చును.

ఎగుమతులలో మోసాలు నివారణ

ప్రభుత్వం కఠినచర్యలు తీసుకొనగలదని టి. టి. కె. ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : సరకులను ఎగుమతి చేసేటప్పుడు జాబితాలోతేని వాటిని పంపాలనే కుయత్నాలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకొనబడుతున్నాయని ఆర్థిక శాఖ సహాయ సంప్రదింపుల సంఘంలో మొన్న శ్రీ టి.టి. కృష్ణమాచారి తెలియజేశారు.

ఇటువంటి నేరాలు కనుగొన్నప్పుడు ఆ వస్తువులను స్వాధీనం చేసుకొనటమో, వస్తువు ధరకు 5 రెట్లు జరిమానా విధించటమో, వస్తువుల యజమానిని ఖైదులో ఉంచటమో జరుగవచ్చును. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఇటువంటి నేరాలకు గరిష్ట జరిమానా 1000 రూపాయలు మాత్రమే.

ఇట్టి నేరాలు చేసిన సంస్థల పేర్లను ఆర్థికశాఖ వాణిజ్యశాఖకు పంపుతుంది. ప్రభుత్వంతో వ్యవహరించేందుకు వీలులేకుండా ఆ సంస్థలపై వాణిజ్యశాఖ చర్య తీసుకొంటుంది.

ఈ రకంగా జాబితాలో లేని వస్తువును దొంగతనముగా పంపటంవల్ల గత సంవత్సరం రిజర్వుబ్యాంకుకు లెక్కలకు వాణిజ్యశాఖ నేర పరిశోధనశాఖకు 70 కోట్ల రూపాయల తేడా వచ్చింది.

ముందుగా హెచ్చరిక చేయకుండా ఎవరి పైనా చర్యతీసుకొనలేదని ఆర్థికమంత్రి చెప్పారు. మరొక ముఖ్యమైన సమావేశంలో పాల్గొనవలసి ఉన్నందున ఆయన సమావేశం మధ్యలోనే వెళ్ళిపోయారు.

అమలాపురం ఉద్యోగులసంఘం కార్యాలయ ప్రారంభోత్సవం

అమలాపురం, ఆగస్టు 29 : అమలాపురంలో నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయ భవనానికి ఇటీవల స్థానిక సబ్—రిజిస్ట్రార్ శ్రీ బి. ఎ. పి. శర్మ ప్రారంభోత్సవం చేశారు. సర్వశ్రీ డి. జె. శుభాకరరావు, ఆర్. శ్రీనివాస్, ఎన్. ప్రసాదరావు ప్రభృతులు ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. జోగిరాజు వందన సమర్పణ చేశారు.

నాసర్ ప్రభుత్వం పతనానికి కుట్ర

సమర్థవంతంగా అణచివేసినట్లు ప్రకటన

కయిరో, ఆగస్టు 31—అరబ్ రిపబ్లిక్‌లో నిషేధించబడిన మత సంస్థ 'ముస్లిం బ్రదర్‌హుడ్' సభ్యులను సైనికులు, పోలీసులు నిర్బంధంలోనికి తీసుకున్నారని అభిజ్ఞ వర్గాలవారు నిన్న ఇక్కడ వెల్లడించారు.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ మొన్న రాత్రి మాస్కోలో మాట్లాడుతూ తన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ముస్లిం బ్రదర్‌హుడ్ సంస్థ జరిపిన కుట్రను విఫలం చేయడం జరిగిందన్నారు.

కయిరోకు పదిమైళ్ల దూరంలోగల ఒక గ్రామంలో పౌరులకు సైనిక పోలీసులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు సైనిక పోలీసులు మరణించారని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

ముస్లిం బ్రదర్ హుడ్ సభ్యులలో ఒకరిని అరెస్టు చేయడంకోసం సైనిక పోలీసులు వారంరోజుల క్రితం కెర్దాసా గ్రామానికి వెళ్లినప్పుడు కల్లోలం ప్రారంభమైనదనివారు చెప్పారు. సైనిక పోలీసులకు బ్రదర్ హుడ్ సభ్యుడు దొరకకపోవడంతో అతడి భార్యను అరెస్టు చేశారని, దానితో పౌరులు రెచ్చిపోయి పోలీసులతో సంఘర్షణకు దిగారని, ఈ సమయంలో పోలీసులు అరెస్టుచేసిన స్త్రీ తప్పించుకొనిపోయినదని ఆ వర్గాలవారు వివరించారు.

దానితో ఆ గ్రామంలో కర్ఫ్యూను విధించారు. రైతులను సైనిక పోలీసులు సోదా జరిపిన మీదటే పొలాలలోని పనులకు వెళ్ళనిస్తున్నారు.

నాసర్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 31—ఇక్కడి ఈజిప్షియన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన ఈజిప్షియన్ విద్యార్థుల సమావేశంలో ఆధ్యక్షుడు నాసర్ మొన్నరాత్రి మాట్లాడుతూ తన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ముస్లిం బ్రదర్‌హుడ్ సంస్థ జరిపిన కుట్రను అణచివేశామని చెప్పారు.

అరబ్ రిపబ్లిక్ పై ఎలాంటి కుట్ర జరిగినా దానిని అణచి వేయడానికి తన ప్రభుత్వం "తీవ్ర చర్యలను" తీసుకొనగలదని ఆయన హెచ్చరించారు.

తిరుగుబాటుదారుల దగ్గరనుంచి పోలీసు

క్రీడా రంగం

మూడవ టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు ఓటమి తప్పని స్థితి

లండన్ ఆగస్టు, 31 :

ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాల మధ్య ఇక్కడి జరుగుతున్న అతి ముఖ్యమైన మూడవ క్రికెట్ టెస్టులో ఇంగ్లండ్ జట్టు నిన్న రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది

ఈ టెస్టులో ఇంగ్లండ్ గెలవాలంటే రెండవ ఇన్నింగ్స్‌లో మొత్తం 399 పరుగులను సాధించ వలసి ఉంది. నిన్న ఆట ముగిసే సమయానికి 64 పరుగులు తీయడంతో మిగిలిన 335 పరుగులకు ఇంకా వేళ ఆరు గంటల వ్యవధి మాత్రమే మిగిలింది.

టెస్టు క్రికెట్ చరిత్రలో నాల్గవ ఇన్నింగ్స్‌లో విజయం సాధించడం కోసం 400కు పైగా పరుగులు చేసిన జట్టు ఇంతవరకు మూడే మూడు ఉన్నాయి.

నిన్న ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడానికి ముందు దక్షిణాఫ్రికా జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 392 పరుగులను చేసింది. ఆ జట్టులోని కోలిన్‌బ్రాండ్ అద్భుతంగా బ్యాట్ చేసి, 127 పరుగులు సాధించాడు. అలాగే ఇంగ్లండ్ జట్టులోని కెన్ హెగ్స్ ప్రత్యర్థులకు 96 పరుగులకు నాలుగు వికెట్లను పడ్డ పరిచాడు.

ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 202 పరుగులను, దక్షిణాఫ్రికా జట్టు 208 పరుగులను తీశాయి.

భారత హాకీబృందం గెలుపు

అఫ్ఘనిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రస్తుతం కాబూల్‌లో ఉన్న భారత హాకీ జట్టు, మొన్న 28వ తేదీ కాబూల్ విశ్వవిద్యాలయం జట్టును 2—0 గోలులతో వోడించింది.

మలేసియా టెన్నిస్ పోటీలు

పెనాంగ్, ఉత్తర మలేసియా, ఆగస్టు 31 : మలేసియా లాన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో భారత్‌కు చెందిన దల్‌జిత్ వాలియా మొన్న ఆస్ట్రేలియాకు చెందిన హౌస్టన్‌ను 8—6, 0—6, 6—2 గేములలో వోడించాడు.

ధవాన్ ఘనవిజయం

దారెస్సలాం, ఆగస్టు 31 : టాంజానియా లాన్ టెన్నిస్ పోటీలలో కలకత్తాకు చెందిన వినయధవాన్ సింగిల్స్ ఫైనల్స్‌లోను, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లోను ఘన విజయాన్ని సాధించాడు.

సింగిల్స్ ఫైనల్స్‌లో మంగళ భారతీయ ఆటగాడు బలరామ్‌ను, ధవాన్ 6—1, 6—3 గేములతో వోడించాడు.

డబుల్స్‌లో ధవాన్ ఎస్. మిశ్రాతో కలసి బలరామ్, భూపతింపై 6—8, 7—5, 6—4, 6—2 గేములతో గెలిచాడు.

మిక్స్‌డ్ డబుల్స్‌లో ధవాన్ శ్రీమతి

తుంగుటూరు మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన

ఒంగోలు, ఆగస్టు 29 : 10 వేల రూపాయల వ్యయంతో నిర్మించే తుంగుటూరు మహిళా సంఘం భవనానికి గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి శంకుస్థాపన చేశారు. [illegible] పరిపక్వత గురించి శ్రీ నర్రిపాటి వెంకట సుబ్బయ్య (పర్చూరు) శ్రీమతి వి. పార్వతి శ్రీమతి పమిడి సౌభాగ్యలు వివరించారు. భవన నిర్మాణానికి జిల్లా కలెక్టరు 500 రూపాయలు విరాళం ప్రకటించారు.

మరుగు మహిళ వినియోగదారుల సహకార స్థిరాస్తులు కలెక్టరు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. (స్వ వి)

మీరు చూచితీరవలసిన సన్నివేశాలు—1



ఊరంతా ఘటాల్కదుడని కట్టాలంటే ఎంత తాడు కావాలి ? కాల్చాలంటే ఎన్ని పుల్లలు కావాలి ? అలోచనకే అందేదికాదు, చూడాల్సిందే !
మీ కుటుంబంతో (ముఖ్యంగా పిల్లలతో) చూడవలసిన చిత్రం.

రాజ్యలక్ష్మి పొడక్షన్స్
వీరాభిమన్యు
రా॥ శ్రీ
విడుదల

'MOULIS'

సెప్టెంబరు 3 విడుదల

ఏ. ఎల్. ఎస్. ప్రొడక్షన్స్
సుహాగన్ (హిందీ)
* మాలాసిన్హా * గురుదత్ * ఓంప్రకాష్
* నజీర్ హుస్సేన్ * డేవిడ్ * లీలాచిట్నీస్
మ్యూజిక్ : మదన్ మోహన్
సోల్‌డిస్ట్రిబ్యూటర్స్ : అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్. —విడుదల సమం

త్వరలో వస్తుంది!
చాముండి పిక్చర్స్ వారి
ప్రథమ కానుక
భక్త కనకదాసు
మాటలు - పాటలు... వేటూరి
సంగీతం... ఎం.రంగారావు
రాజశ్రీ శోభనబాబు రమణశ్రీ
దర్శకత్వం... వై.ఆర్.స్వామి
నిర్మాత... డి.సదానందం
Art by Coy.
డిస్ట్రిబ్యూటర్స్ : ఆంధ్ర : శ్రీ ధనశ్రీ ఫిలిమ్స్; విజయవాడ * వైజాగ్ : శ్రీ శ్రీనివాస ఫిలిమ్స్; సికింద్రాబాద్ : ఫీడ్. వెంకటనారాయణ ఫిలిమ్స్; గుంటూరు.

Printed and Published for Nageswara Rao Estate Private Ltd., by [illegible] at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada 3 Editor S. Sambhu Prasad. Phone Vijayawada 667 & 660.